నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 19-5-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 216 పేజీలు:6 వెల: రూ.1/-

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అంధ్రప్రదేశ్ మహిళా ప్రధాన కార్యదర్శిగా సుకన్యా రావు

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) :గుంటూరు కు చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు, వినియోగ హక్కుల ఉద్యమ మహిళానేత, పండ్రంగి లక్ష్మి సుకన్యా రావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఈబిసి విభాగం అంధ్రప్రదేశ్ మహిళా ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. ఈ మేరకు సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతులమీదుగా హైదరాబాద్ లోని సంఘం ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ,సామాజికంగా,ఆర్థికంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.ముఖ్యంగా బిసి మహిళలు ముందుకు రావలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. సుకన్య ఈ పదవిలో మరింత రాణించి వర్ధమాన రాజకీయ నాయకత్వంలో కూడా పైకెదగాలని ఆయన అభిలాషించారు. కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ లయన్ బాబు మిరియం నేషనల్ చైర్మన్ అండ్ ఫౌండర్ లోగోస్ అసోసియేషన్ మాట్లాడుతూ పేదలకు బలహీన వర్గాలకు విద్యార్థులకు దివ్యాంగులకు వయోవృద్ధులు, కార్మికులకు మరిన్ని సేవలు అందించాలని సుకన్య రావుకు సూచించారు. అనంతరం లక్ష్మి సుకన్యా రావు మాట్లాడుతూ సామాజికంగా రాజకీయంగా మహిళల్లో చైతన్యం తేవడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై గల నమ్మకం తో తనకు ఈ పదవిని ఇచ్చిన ఆర్ కృష్ణయ్య, అందుకు సహకరించిన డాక్టర్ లైన్ బాబు మిరియం లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించాలి: రాములు నాయక్ పిలుపు

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి బయలుదేరుతున్నారని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మండిపడ్డారు. దశాబ్ది ఉత్సవాలని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ఈ పది సంవత్సరాల్లో తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం 1200 మంది బలిదానాలు చేశారన్నారు. కేసీఆర్ ఏం తీసుకొచ్చారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతారని ప్రశ్నించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తీసుకొచ్చావా?.. దళిత ముఖ్యమంత్రి ఇచ్చావా?.. నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చావా? అంటూ ఆయన నిలదీశారు.కేసీఆర్ వచ్చాక అన్నింటిలో అవినీతే అని ఆరోపించారు. కర్ణాటకలో 40 శాతం కమిషన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో 500 శాతం అవినీతే అని... ఇక్కడ ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెపుతారని తెలిపారు. కేసీఆర్ గిరిజన యూనివర్సిటీని తీసుకురాలేకపోయారని, పోడు భూములకు పట్టాలివ్వలేదన్నారు. ప్రజలను డైవర్ట్ చేయడానికే దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. గిరిజనులకు, మైనారిటీలకు రిజర్వేషన్లు పెంచినందుకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో మంత్రులు ఏవిధంగా ఓడిపోయారో.. ఇక్కడ కూడా అదేవిధంగా ఓడిపోతారని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ వ్యాఖ్యలు చేశారు.

అత్తాపూర్‌లోని స్క్రాప్ గోదాంలో -భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అత్తాపూర్‌లోని స్క్రాప్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గోదాంలో నిల్వ ఉంచిన ఆయిల్ డబ్బాలు, సిలిండర్లు పేలిపోయాయి. పాత వాహనాలు దగ్ధమయ్యాయి. సిలిండర్లు ఒక్కొక్కటి పేలుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. మంటలు ఎగిసిపడుతున్నాయి. దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. ఘటనాస్థలానికి చేరుకున్న నాలుగు ఫైరింజన్లు మంటలను అదుపు చేశాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

పుస్తకావిష్కరణ సభ

సమయం
తేది : 21-05-23 ఆదివారం,
సా॥5.30 ని॥లకు
వేదిక
సుందరయ్య విజ్ఞాన కేంద్రం
బాగ్‌లింగంపల్లి - హైదరాబాద్



ఆహ్వానం
స్మైబాబ
ప్రముఖ రచయిత

అధ్యక్షత : ప్రొ॥ ఘంటా చక్రపాణి
TSPSC మాజీ ఛైర్మన్
ఆవిష్కర్త : ప్రొ॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి
ప్రముఖ రచయిత
ముఖ్య అతిథి
జి.లక్ష్మీనరసయ్య
ప్రముఖ విమర్శకులు
అతిథులు
జూపాక సుభద్ర ప్రముఖ రచయిత్రి
సామిడి జగన్‌రెడ్డి ప్రముఖ రచయిత
డా. సుదర్శన్ బాలబోయిన అసిస్టెంట్ ప్రొఫెసర్
నిర్వహణ :హర్యాలీ ముస్లిం రచయితల వేదిక

నేటి కందం- నేటికి అందం

(మే 19 అంతరించిపోతున్న జాతుల దినోత్సవం)
World Endangered Spices Day
-రాధశ్రీ
సెల్:9494481210

కొత్త సచివాలయంలో తొలిసారిగా రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ వేడుకలతో పాటు పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్, మే18:కొత్త సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశం ముగిసింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన సమావేశం.. సాయంత్రం 6:15 గంటల వరకు కొనసాగింది. దాదాపు మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలతో పాటు పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

జూన్ 2 నుంచి 21 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. రాష్ట్రాభివృద్ధి తీరుతెన్నును ప్రజలకు కళ్లకు కట్టేలా వివరించాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు.

కర్ణాటకకు ముఖ్యమంత్రి ఎవరనే సందిగ్ధతకు తెర

-20 మధ్యాహ్నం 12.30 గంటలకు సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

-ఉప ముఖ్యమంత్రిగా కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ బాధ్యతలు

బెంగళూరు మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కర్ణాటకకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో గత రెండుమూడు రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు తెర పడింది. డీకే శివకుమార్ సిద్ధరామయ్యతో పలుమార్లు సుదీర్ఘ చర్చల తర్వాత కాంగ్రెస్ అధిష్టానం సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రిగా కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు. మే 20, 2023న మధ్యాహ్నం 12.30 గంటలకు సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బెంగళూరులోని కంఠీరవ స్టేడియం ఈ వేడుకకు వేదిక కానుంది. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య రెండోసారి ప్రమాణం చేయనుండటం గమనార్హం.

ఇదిలా ఉండగా.. గురువారం రాత్రి 7 గంటలకు కర్ణాటక సీఎల్పీ సమావేశం జరగనుంది. కర్ణాటక పీసీసీ చీఫ్ డీకే శివకుమార్‌ను ఒప్పించడంలో కాంగ్రెస్ అధిష్టానం సక్సెస్ అయింది. సుదీర్ఘ చర్చల తర్వాత హైకమాండ్ హామీలకు డీకే అంగీకారం తెలిపారు. డిప్యూటీ సీఎం పదవితో పాటు డీకే కోరిన శాఖలు ఇచ్చేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉండగా.. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య బాధ్యతలు స్వీకరించినా ఐదేళ్ల పాటు ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగే పరిస్థితి లేదు. పవర్ షేరింగ్ ఫార్ములాతో డీకేను కాంగ్రెస్ ఒప్పించింది. కర్ణాటక సీఎంగా మొదటి రెండేళ్లు సిద్ధరామయ్య, ఆ తర్వాత మూడేళ్లు సీఎంగా డీకే శివకుమార్ కొనసాగనున్నారు.కాంగ్రెస్ అధిష్టానం డీకేతో చేసిన బుజ్జగింపులు ఫలించడంతో కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. డీకే శివకుమార్‌తో, సిద్ధరామయ్యతో కలిసి చేయిచేయి కలిపి ఫొటోలకు ఫోజులివ్వడం విశేషం. కర్ణాటక ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, 6.5 కోట్ల కన్నడిగులకు ఇచ్చిన 5 గ్యారెంటీలను నెరవేరుస్తామని మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు. కర్ణాటక కాంగ్రెస్ నేతలు సిద్ధరామయ్య, డీకే శివకుమార్, కర్ణాటక కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రణ్‌దీప్ సూర్జేవాలా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. ఇక.. బెంగళూరులోని సిద్ధరామయ్య ఇంటి దగ్గర భద్రత పెంచారు. కంఠీరవ స్టేడియంలో జరగనున్న సిద్ధరామయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్ష నేతలను కాంగ్రెస్ ఆహ్వానించింది.కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ తనను సీఎం చేస్తే సిద్ధరామయ్య విసిరే అన్ని సవాళ్లను ధీరోచితంగా ఎదుర్కొంటానని భరోసా ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం పవర్ షేరింగ్ ఫార్ములాకే మొగ్గు చూపడం గమనార్హం. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 20 స్థానాల్లో ఘన విజయాన్ని అందిస్తానని, కావాలంటే రాతపూర్వకంగా రాసిస్తానని కూడా డీకే హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. 2018 శాసనసభ ఎన్నికల్లో సిద్దూ నాయకత్వంలోనే వెళ్లి పరాజయాలను మూటగట్టుకున్నామని, తాను కేపీసీసీ అధ్యక్షుడు అయ్యాక పార్టీని గాడిన పడేసి జవసత్వాలు నింపి పూర్తి స్థాయి మెజారిటీ సాధించానని కుండబద్దలు కొట్టినట్టుగా ఆయన ప్రస్తావించినట్టు సమాచారం. ఇటీవలి శాసనసభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు 141 స్థానాలు లభిస్తాయని, కావాలంటే రక్తాక్షరాలతో రాసిస్తానని డీకే శివకుమార్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.

పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధి : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, మే18: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్రకార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌ల తో టీఎస్-బీపాస్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు.

ప్రభుత్వం భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన టీఎస్-బీపాస్ వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభతరంగా అనుమతులు లభిస్తున్నాయని వెల్లడించారు. గతంలో గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టాలంటే జిల్లా, మండల కేంద్రాలకు వచ్చి సంబంధిత ఇంజనీర్లతో ప్లాన్ తీసుకుని వాటిని తీసుకెళ్లి గ్రామపంచాయతీలలో నమోదు చేసుకునేందుకు చాలా సమయం పట్టేదని అన్నారు. ప్రజలు ఇబ్బందులు తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాలలో టీఎస్-బీపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి అప్పటి కప్పుడే రుసుమును ఇంటి యజమాని నేరుగా చెల్లించేందుకు అవకాశం కల్పించిందన్నారు.

జిల్లా వ్యాప్తంగా 61 గ్రామపం చాయతీలు ఉండగా జీవో నెంబర్ 131, 135 వల్ల పంచాయితీలకు ఇంటి అనుమతుల ద్వారా ఆదాయం సమకూరి గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. టీఎస్-బీపాస్ గురించి గ్రామాలలో అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు మంత్రి పిలుపునిచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలందరికి 60 గజాల స్థలం నుంచి 120 గజాల స్థలాలలో ఇళ్లు కట్టుకునే వారికి ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ద్వారా రూ. 3 లక్షలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. ఇప్పటికే జిల్లాలో 3 వేల మందికి గృహలక్ష్మీ పథకం అందించేలా అనుమతి వచ్చిందని పేర్కొన్నారు.

దళితబంధు పథకం ద్వారా త్వంలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, జిల్లా వ్యాప్తంగా 5,500 మంది లబ్ధిదారులకు పథకాన్ని వర్తింపజేయనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగ్యస్త, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటేశ్, జిల్లా పంచాయతీ అధికారి రమణామూర్తి , సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసం నగరం నలుమూలలా అధునాతన ఆసుపత్రులు : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, మే18: పేద ప్రజల ఆరోగ్యమే పరమావధిగా సీఎం కేసీఆర్ నగరం నలుమూలలా అధునాతన ఆసుపత్రులను నిర్మిస్తున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం గడ్డిఅన్నారంలో పండ్ల మార్కెట్ స్థలంలో నిర్మిస్తున్న అధునాతన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.

ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో వైద్యం కోసం రాష్ట్రం నలుమూలల నుంచి గ్రేటర్ హైదరాబాద్‌కు ప్రజలు వస్తున్నారని, వారికి వైద్య సేవలు అందిస్తున్న నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులపై అధిక భారం పడుతుందన్నారు. ఈ ఇబ్బందులను తొలగించేందుకు సీఎం కేసీఆర్ నగరం నలుమూలలా హాట్‌స్పాట్ కేంద్రాలను గుర్తించి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.దాదాపు రూ. 1200 కోట్లతో నిర్మాణం అవుతున్న గడ్డిఅన్నారం టిమ్స్ ఆసుపత్రి వెయ్యి పడకలతో అధునాతన హంగులతో అందుబాటులోకి రాను న్నదని వివరించారు. ఈ ఆసుపత్రి నిర్మాణంతో పాటుగా స్థానిక అవసరాల దృష్ట్యా 2400 గజాల్లో ఉద్యాన వనం, 3000 గజాల స్థలంలో పోలీస్‌స్టేషన్, 2000 గజాల స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్, వెయ్యి గజాల స్థలంలో నూతన మంచినీటి రిజర్వా యర్, 500 గజాల చొప్పున దేవాల యం, మజీద్‌ల నిర్మాణాలు చేయబో తున్నామన్నారు. ఆసుపత్రికి వచ్చే వారి కోసం మల్టీలేవల్ పార్కింగ్ సౌకర్యం కల్పించబోతున్నామని వెల్లడించారు. ఆయన వెంటఅధికారులు భాస్కర్‌రెడ్డి, సుభాష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జల్లికట్టుక్రీడకు ఓకే చెప్పేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జల్లికట్టుక్రీడకు సుప్రీంకోర్టు ఓకే చెప్పేసింది. జంతువుల్లో క్రూరత్వ నివారణ చట్టానికి తమిళనాడు సర్కార్ చేసిన సవరణలను సుప్రీంకోర్టు సమర్థించింది. కేఎం జోసెఫ్, అజయ్ రస్తోగీ, అనిరుద్ధ బోస్, హృషికేశ్ రాయ్, సీటీ రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. జల్లికట్టు క్రీడలో భాగమైన బర్రెలు, ఇతర పశువులకు అవస్థలు, నొప్పి తగ్గించేందుకే తమిళనాడు సర్కార్ జంతు చట్టంలో సవరణలు చేసినట్లు కోర్టు తెలిపింది. ఆ సవరణలను ఆమోదిస్తూనే.. జల్లికట్టు క్రీడకు అనుమతి ఇస్తున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది.జల్లికట్టు అంశంలో తమిళనాడు సర్కార్ తీసుకున్న చర్యల్లో లోపాలు లేవని కోర్టు చెప్పింది. అది సాంప్రదాయ క్రీడ అని, రూల్స్ ప్రకారం ఆ క్రీడకు అనుమతి ఇస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. కర్నాటకలో జరిగే కంబాలా, మహారాష్ట్రలో జరిగే బుల్ కార్ట్ రేసింగ్‌లకు కూడా సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.తమిళనాడులో పాపులర్ అయిన జల్లికట్టు క్రీడపై 2014 మేలో సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. జంతు చట్టాలను ఉల్లంఘించినట్లు అప్పట్లో కోర్టు పేర్కొన్నది. జల్లికట్టు ఆట తమిళనాడు సంప్రదాయం కాదని తెలిపింది. తమిళనాడు జల్లికట్టు నియంత్రణ చట్టాన్ని కూడా సుప్రీం రద్దు చేసింది. అయితే పీసీఏ చట్టం నుంచి జల్లికట్టు ఆటను తొలగిస్తూ 2016లో కేంద్ర సర్కార్ కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ తర్వాత 2017లో తమిళనాడు ప్రభుత్వం కొత్త జంతు చట్టాన్ని రూపొందించింది.ఆ నోటిఫికేషన్లు, సవరణలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేసులు దాఖలయ్యాయి. అయితే ఆ చట్టాలు ఆర్టిల్ 51ఏ(జీ), 51ఏ(హెచ్)ను ఉల్లంఘించలేదని, తద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21లను కూడా అతిక్రమించలేదని సుప్రీంకోర్టు తెలిపింది.

భానుడి భగభగలకు జనాలు ఉక్కిరి బిక్కిరి

-పలు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి భగభగలకు జనాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం 10 తర్వాత బయటకు రావాలంటేనే ప్రజలు భయపడిపోతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండలు మండిపోతున్నాయి. దీంతో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం పలు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.నల్లగొండ జిల్లా నిడమనూరులో అత్యధికంగా 45.9 డిగ్రీలు నమోదు కాగా, కరీంనగర్ జిల్లా తంగలలో 45.6 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా గరిడేపల్లిలో 45.4 డిగ్రీలు, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 45.1 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ధర్మపురిలో 44.5 డిగ్రీలు, వనపర్తి జిల్లా కానాయపల్లిలో 44.4 డిగ్రీలు, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌతాలలో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

ప్రగతిశీల మార్గంలో తెలంగాణ పరిశ్రమల విధానాలు: మంత్రి కేటీఆర్

న్యూఢిల్లీ, మే18:తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్.. అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. న్యూయార్క్‌లో జరిగిన ఇన్వెస్టర్ రౌండ్‌టేబుల్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఆ సమావేశాన్ని కౌన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా, యూఎస్ ఇండియా స్ట్రాటజిక్ పార్ట్నర్‌షిప్ ఫోరమ్ సంయుక్తంగా నిర్వహించాయి. రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఉద్దేశిస్తూ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. న్యూయార్క్ సిటీతో తనకు ఉన్న లోతైన అనుబంధాన్ని ఆయన పంచుకున్నారు. న్యూయార్క్ సిటీలోనే తాను చదువుకుని, పనిచేసినట్లు ఆయన గుర్తు చేశారు.

పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం చాలా ఆదర్శవంతంగా ఉంటుందని, ఎటువంటి వ్యాపారాన్ని అయిన మొదలుపెట్టేందుకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ ట్విట్టర్‌లో మంత్రి కేటీఆర్ మాట్లాడిన విషయాలను ట్వీట్ చేశారు. పరిశ్రమల ఏర్పాటు విషయంలో తెలంగాణ సర్కార్ ప్రగతిశీల పథంలో వెళ్తున్నట్లు ఆయన మంత్రి తెలిపారు. తమ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఇన్వెస్టేషన్ వ్యవస్థను ఉత్తేజ పరిచే విధంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొత్తం 14 రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ రంగాలకు విస్తృత రీతిలో అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇండియాను లక్ష్యంగా ఎంపిక చేసుకునే పెట్టుబడిదారులకు తెలంగాణ స్వర్గధామంగా నిలుస్తుందని మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

హైదరాబాద్‌కు మరో అంతర్జాతీయ సంస్థ.. హర్షం వ్యక్తం చేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మే18: హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సంస్థ రానుంది. హైదరాబాద్ నగరంలో పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆక్యుజెన్ సంస్థ ప్రకటించింది. న్యూయార్క్ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో ఆక్యుజెన్ ప్రతినిధులు సమావేశమై ఈ విషయాన్ని ప్రకటించారు.

ఆక్యుజెన్ సంస్థ నిర్ణయంపై మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఆక్యుజెన్ పరిశోధన కేంద్రం లైఫ్ సైన్సెస్ రంగంలో కీలకం అవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని 250 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేటీఆర్ వివరించారు. 250 బిలియన్ డాలర్ల సాధనలో ఆక్యుజెన్ నిర్ణయం కీలకమని కేటీఆర్ స్పష్టం చేశారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీకి క్యాబినేట్ ఆమోదం

- మాట నిలుపుకున్న మంత్రి పువ్వాడ

-ఇరిగేషన్ స్థలం మొత్తం 23 ఎకరాల్లో జర్నలిస్ట్‌లకు ఇళ్ళ స్థలాలు

-అతి త్వరలో పంపిణీ చేస్తామన్న మంత్రి పువ్వాడ

ఖమ్మం, మే18: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన మాట నిలుపుకున్నారు. ఇప్పటికే ఖమ్మం నగర జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు 5ఎకరాల్లో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసింది.

5 ఎకరాలు స్థలం సరిపోదని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ని కోరిన స్థానిక ఎమ్మెల్యే, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు నేడు హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తెలిపారు.ఇప్పటికే స్థలం గుర్తించామని, ప్రతి జర్నలిస్టుకూ 200 గజాలు ఇవ్వనున్నామని తెలిపారు.ఖమ్మంజిల్లా కేంద్రంలో పని చేసే జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు పంపిణీ చేస్తామన్నారు.

జీవజాతులు అంతరించకుండా చర్యలు తీసుకోలేమా?!

(మే 19 న "జాతీయ అంతరించిపోతున్న జీవజాతుల పరిరక్షణ దినం" సందర్భంగా)

"సమస్త వన్యప్రాణులు గ్రంథాలయంలో చదివిన, చదవని పుస్తకాల లాంటివి. వన్యప్రాణులను గుర్తించక పూర్వమే వాటి వినాశనం జరిగితే పుస్తకాలను చదవకుండానే గ్రంథాలయం అగ్నికి ఆహుతి అయినట్లు భావించాలని" అని ప్రముఖ శాస్త్రజ్ఞుడు జాన్ దిన్‌జల్ అభిప్రాయపడ్డారు. వన్యప్రాణులను అంతరించకుండా కాపాడుకోవడం, వాటి జనాభా తగ్గకుండా చూడడం, జీవ వైవిధ్యాలను పరిరక్షించడం అనే లక్ష్యంతో అమెరికా ప్రారంభించిన ఈ వేదిక 2006 నుంచి ప్రతి ఏట మే మాసంలోని మూడవ శుక్రవారం, అనగా 19 మే 2023న ప్రపంచ దేశాలన్నీ "జాతీయ అంతరించిపోతున్న జీవజాతుల పరిరక్షణ దినం (నేషనల్ ఎండేంజర్డ్ స్పీసిస్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. వన్యప్రాణి శరనార్థి జీవజాతులు, జంతు ప్రదర్శనశాలలు, మ్యూజియమ్స్, నందనవనాలు, పౌర సంఘాలు, యన్‌జిఓలు, విద్యావేత్తలు, నిపుణులు, జంతు ప్రేమికులు లాంటి వర్గాలు అంతరించే ప్రమాదపు అంచున ఉన్న జీవజాతుల పరిరక్షణ, పునరుద్ధరణ ప్రయత్నాలు, అవగాహన లాంటి వివిధ కార్యక్రమాలు రూపొందించడానికి ఈ వేదికలు వినియోగపడతాయి.

జీవజాతుల్లో సహజ మార్పులు తప్పనిసరి:

భూమండలంపై జీవరాసుల ఆవిర్భావం నుంచి నేటి వరకు అనేక రకాలైన జీవజాతులు భౌతిక శారీరక పరివర్తనం, బయలాజికల్ స్థితులు, వాతావరణ మార్పులను బట్టి నెమ్మదిగా అంతరించడం ప్రకృతి నియమంగా జరుగుతూనే ఉన్నది. నేటి డిజిటల్ యుగపు మానవుడు చేస్తున్న వికృత పర్యావరణ వ్యతిరేక కార్యాలతో వేగంగా పలు జీవజాతుల అంతరిస్తున్నాయని, అంతరించే ప్రమాదపు లేదా విలుప్తత లేదా విపత్తు అంచున ఉన్నాయనే విషయం జంతు ప్రేమికులను కలవరపెడుతున్నది. మానవ ప్రమేయంతో అతివేగంగా అంతరించే ప్రమాదపు అంచున ఉన్న జీవజాతులను 'విపత్తు లేదా అంతరించే అంచున ఉన్న జీవజాతులు(ఎండేంజర్డ్ స్పీసీస్)' అంటాం. అడవు నరికివేత, కార్చిచ్చులు, వాతావరణ ప్రతికూల మార్పులు, వన్యప్రాణి అక్రమ రవాణా లాంటి పలు కారణాలతో అంతరించే అంచున జీవజాతులు ఉండడం విచారకరం.

జీవజాతులు అంతరించడానికి కారణాలు:

అంతరించే దుస్థితిలో ఉన్న జీవజాతులను గుర్తించి వాటి పరిరక్షణకు కంకణబద్ధులం కావాలని, లేని యెడల జీవవైవిధ్యానికి విఘాతం కలిగి ప్రాణికోటి మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. అంతరించే జాతులను గుర్తించడానికి కొన్ని ప్రమాణాలను నిర్ణయించారు. ఒకేరకమైన జీవజాతి 10 ఏళ్లలో 50-70 శాతం జనాభా తగ్గడం, జీవజాతుల నివాసాల వైశాల్యం పూర్తిగా తగ్గడం, జీవజాతి జనాభా 2,500 వరకు తగ్గడం, జీవజాతి జనాభా 250 ఉన్నప్పుడు రానున్న రెండు దశాబ్దాల్లో అవి అంతరిస్తాయని గమనించాలి. సమస్త జీవజాతుల్లో 27 శాతం, అనగా 41,000 జాతులు అంతరిస్తున్నాయని గణాంకాలు తెలుపుతున్నాయి. మానవ అనాలోచిత ప్రమేయం, సహజ నివాస స్థలం ప్రభావితం కావడం, కొత్త జీవజాతులను సహజ నివాసాల్లో వదలడం, అతి వేట, కాలుష్యం, జీవజాతులకు రోగాలు, అడవుల నరికివేత, ప్రపంచ జనాభా పెరగడం, అపరిమిత ప్రణాళికారహిత పట్టణీకరణ, అర్థరహిత అభివృద్ధి, వాతావరణ ప్రతికూల మార్పులు, జన్యుపరమైన మార్పులు వంటి కారణాలతో పలు జీవజాతులు వేగంగా అంతరిస్తున్నాయని గమనించారు. రానున్న రెండు దశాబ్దాల్లో కనీసం 500లకు పైగా జీవజాతులు అంతరిస్తాయని కూడా విశ్లేషిస్తున్నారు.

అంతరించే ప్రమాదపు అంచున ఉన్న ప్రధాన జీవజాతులు:

ప్రపంచవ్యాప్తంగా అంతరించే ప్రమాదపు అంచున ఉన్న జీవజాతుల్లో జవన్ రీనో, అమూర్ లిపర్డ్, సుంద ఐలాండ్ టైగర్, మౌంటేయిన్ గొరిల్లాస్, టపనులీ ఒరంగుటన్, పర్పోయిస్, బ్లాక్ రీనో, ఆఫ్రికన్ ఎలిఫంట్, సుమంత్రన్ ఒరంగుటన్, హక్స్‌బిల్ టర్‌టిల్స్ లాంటివని జాబితాలో ముందు వరుసలో వస్తాయి. 2011లో భారతదేశంలో 47 జీవజాతులు తీవ్రంగా అంతరించే దుస్థితిలో ఉన్నాయని, 2018లో ఇండియా తయారు చేసిన ఐయుసియన్ రెడ్ లిస్ట్‌లో 132 వృక్షజీవజాతులు (క్రిమి కీటకాలు, పక్షులు, చేపలు, ఉభయచరాలు, సరీసృపాలు, క్షీరదాలు లాంటి వర్గ) అంతరించే ప్రమాదపు అంచున ఉన్నట్లు తెలిపారు. వీటిలో 73 జాతులు (9 క్షీరదాలు, 18 పక్షులు, 26 సరీసృపాలు, 20 ఉభయచరాలు) తీవ్రంగా అంతరించే ప్రమాదపు (క్రిటికల్లీ ఎండేంజర్డ్ స్పీసీస్) జీవజాతులు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. అధిక జనసాంద్రత కలిగిన ఇండియాలో బెంగాల్ టైగర్, ఏసియటిక్ లయన్, స్నో లిపర్డ్, వన్-హార్నుడ్ రీనో, బ్లాక్‌బక్, లయన్-టెయిల్డ్ మకాక్యూ, ట్రీ ఫ్రాగ్, కాశ్మీరి రెడ్ స్టాగ్, నిల్‌గిరి టెహర్, ఇండియన్ బైసన్(గౌర్) లాంటివి అంతరిస్తున్న జాబితాలో ఉన్నాయని తెలుస్తున్నది.

జీవజాతులు అంతరించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:

పటిష్టమైన వన్యప్రాణి పరిరక్షణ చట్టాలు చేయడం, చట్టాలను నిక్కచ్చిగా అమలుపరచడం, అడవుల పరిరక్షణ, జంతు వేటను కట్టడి చేయడం, అభయారణ్యాల ఏర్పాటు, అడవులకు కంచెలు వేయడం, జాతీయ వనాల ఏర్పాటు, రిజర్వ్ ఫారెస్టుల పరిరక్షణ, అంతరించే జాతులకు ప్రత్యేక ప్రాజెక్టులు (ప్రాజెక్ట్ టైగర్, ప్రాజెక్ట్ ఎలిఫంట్ లాంటివి) ఏర్పాటు చేయడం, అక్రమ రవాణాను కట్టడి చేయడం, సుస్థిరాభివృద్ధికి మార్గాలు వేయడం లాంటి చర్యలు అంతరించే ప్రమాదంలో ఉన్న జీవజాతులకు జీవం పోసినట్లు అవుతుందని తెలుసుకోవాలి.

మనిషిలో మానవత్వం అంతరించే ప్రమాదపు అంచున ఉన్నప్పుడు సమస్త అవలక్షణాలకు, వినాశనాలకు దారులు పడతాయి. ప్రకృతికి అందాలు జీవకోటి మనుగడలను, సకల ప్రాణులకు బతికే సమాన హక్కులు ఉంటాయని గమనించి, జీవజాతులు అంతరించకుండా చూడాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. జీవజాతులు అంతరిస్తే జీవవైవిధ్యం దెబ్బతిని విపత్తుల సంక్షోభాలు రావచ్చని తెలుసుకుందాం. దీపం ఉండగానే జీవజాతి ఇంటిని పరిరక్షించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

తొమ్మిది ఏళ్ళ మోడీ అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి దిక్సూచి

-బిజెపి జాతీయ మైనార్టీ మోర్చా అధ్యక్షులు జమాల్ సిద్ధికి

న్యూ డిల్లీ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఢిల్లీలోని కేంద్ర బిజెపి కార్యాలయంలో జరిగిన ఒక రోజు మీడియా కార్యాశాల కార్యక్రమాన్ని బిజెపి జాతీయ మైనార్టీ మోర్చా అధ్యక్షులు జమాల్ సిద్ధికి ప్రారంభించారు. ఈ ఒకరోజు శిక్షణ వర్క్ షాప్ లో తెలంగాణ రాష్ట్రం నుండి మైనార్టీ మోర్చా మీడియా కన్వీనర్ డాక్టర్ పాల్గొన్నారు వర్క్ షాప్ నువ్వు నిర్దేశిస్తూ జమాల్సిద్ధికి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల్లో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు గతంలో 2014 ముందు ఉన్న పరిస్థితులను వివరిస్తూ ఇప్పుడు అనేక ప్రాంతాలలో మహిళల కోసం సౌచాలయాలల నిర్మాణాన్ని చేపట్టారని ప్రాంతాలలో నీటి వనతి లేని గ్రామాలకు నేడు అన్ని గ్రామాలకు నీటి వనతిని కల్పించారని కరోనా సమయంలో రెండు కోట్ల 20 లక్షల వ్యాక్సినేషన్ పంపిణీ చేయడం జరిగిందని పీఎం ఆవాసం యోజన కింద అనేక గృహాలు నిర్మించడం జరిగిందని ఒకప్పుడు 70 మాత్రమే ఉన్న ఎయిర్పోర్టులను నేడు 140 కి పెంచారని దేశంలో అభివృద్ధి ఫలాలు అధికంగా మైనార్టీలకు అందజేయడం జరుగుతుందని వివరించారు ఈ యొక్క శిక్షణ కార్యక్రమంలో ఆల్ ఇండియా మైనార్టీ మోర్చా మీడియా ఇన్చార్జ్ జిలాని మరియు డాక్టర్ అస్లాం సుదం త్రివేది దేశంలోని అన్ని రాష్ట్రాల మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

అమెజాన్‌లో మే 31 నుంచి షాపింగ్ చేసేవాళ్లందరూ...

న్యూఢిల్లీ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్ క్రమంగా పెరుగుతోంది. ధరలపై ఆకర్షణీయమైన డిస్కౌంట్ ఆఫర్లు అందిస్తుండడం ఇందుకు ప్రధాన కారణంగా ఉంది. ఇక ఈ-కామర్స్ దిగ్గజాలైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మింత్రా వంటి కంపెనీలైతే కస్టమర్లను ఆకర్షించేందుకు మరిన్ని ఆఫర్లు అందిస్తుంటాయి. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై ఫ్రీగా షాపింగ్ చేసే అవకాశం ఉండడం కూడా ఇందుకు ప్రధాన కారణంగా ఉంది. అయితే అమెజాన్ వెబ్‌సైట్‌పై ఇష్టంగా షాపింగ్ చేసేవారు ఇకపై ఫ్రీగా షాపింగ్ చేయలేరు. అద్భుతమైన డిస్కౌంట్ ఆఫర్లు ఇస్తుందని పేరున్న అమెజాన్ సేల్స్ ఫీజులు, కమిషన్ ఛార్జీలను సవరించాలని నిర్ణయించింది. ఎలక్ట్రానిక్, కాస్మోటిక్స్‌తోపాటు కొన్ని కేటగిరీల వస్తువులపై మే 31 నుంచి కొత్త ఛార్జీలు విధించాలని భావిస్తోంది. తమ ప్లాట్‌ఫామ్‌పై వస్తువుల విక్రయించే వ్యాపారస్థుల నుంచి కమిషన్లు, ఇతర ఛార్జీలు వసూలు చేయడం ద్వారా ఆదాయాన్ని పొందుతాయి. అమెజాన్ ప్రకారం.. మార్కెట్‌ను బట్టి రేట్లు మారుతుంటాయి. అమెజాన్ నిర్ణయం ధరలపై నేరుగా ప్రభావం చూపుతుందని ఒక విక్రయదారుడు పేర్కొన్నారు. కమిషన్ ఛార్జీల పెరుగుదల విక్రేతల్లో మార్పునకు కారణమవ్వొచ్చని తెలిపారు. కాగా దుస్తులు, బ్యూటీ ప్రొడక్టులు, గ్రాసరీస్, మెడిసిన్స్‌తోపాటు పలు వంటి వస్తువులపై అమెజాన్ ఛార్జీలు పెంచే అవకాశం ఉంది.

కర్ణాటకలో ప్రజల తీర్పు ప్రత్యామ్నాయం వైపు ఉంది

-రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు బిజెపినే ప్రత్యామ్నాయం
-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్విఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలంగాణాలో ఉంటుందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నాయకులు,ఇక్కడ పాలిస్తుంది బిజెపి కాదు బిఆర్ఎస్ అని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రకటనలు ఇస్తున్నారు.కర్ణాటక ఎన్నికల యొక్క ప్రభావం తెలంగాణా పై ఒక వేళ ఉంది అని అనుకున్న ,ఆ ఫలితాల యొక్క నేపథ్యంలో ఇక్కడి ప్రజలు తీసుకోబోయే నిర్ణయం ప్రభావితం చేస్తారు అని రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతుఏ రకంగా ఆలోచించిన ఏ కోణంలో చూసినా కూడా కర్ణాటకలో ప్రజల తీర్పు ప్రత్యామ్నాయం వైపు ఉంది అన్న మాట వాస్తవం అన్నారు. ఆ ప్రత్యామ్నాయమె ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ కు ఎవరు అనేది ప్రధానాంశం. ఆ విషయాన్ని గురించి పరిశీలిస్తే రెండో సారి అధికారం లోకి వచ్చిన బిఆర్ఎస్ పాలన పరిపాలన జరిగి ఉపఎన్నికలు, తీసుకున్నటువంటి నిర్ణయాలు,ప్రజా ఉద్యమాలు, జారీ చేసిన ఉ.ా లు. ఇవన్నీ కథనాలు పరిశీలించి రాజకీయంగా విశ్లేషిస్తే ఈ రాష్ట్రంలో ముమ్మాటికి ప్రజలు కోరుకుంటుంది బిఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం ఎవరు అంటే అది బిజెపి నే అనేది స్పష్టంగా అర్థం అవుతుంది.దుబ్బాక,హుజురాబాద్ ఉప ఎన్నికలే కావచ్చు, ఉఊఓఅ ఎన్నికలే కావచ్చు, ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పై జారీ చేసినటువంటి ఉ.ా ల యొక్క నేపథ్యంలో జరిగినటువంటి ఒక ఉద్యమ పోరాటంలో భారతీయ జనతా పార్టీ అగ్రనాయకత్వం రాష్ట్ర అధ్యక్షుడు పార్టీ మొత్తానికి మొత్తంగా ప్రజలకు అండగా ఆ వర్గాలకు బాసటగా ఉండి ప్రతి క్షణం మరు క్షనమ అను క్షణం ఈ ప్రభుత్వానికి నిద్రలేని రాత్రులు చూపిస్తూ ,ఆ రకంగా గుండెల్లో నిద్రపోయినటువంటి పార్టీ బిజెపి అని స్పష్టంగా ప్రజల హృదయాలలో నుంచి ,అంతరాలలో నుంచి ,అంతరం టగాలలో నుంచి బిజెపి పట్ల ఉన్నటువంటి అనురాగాలు బయట పడుతున్నాయన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ గోరంగా శాసనసభలో వైఫల్యం చెందడం .ఇక్కడ శాసనసభలో ఒకరినోకరు ప్రశంసించుకుంటూ కలసి మాట్లాడుకుంటూ నడవటం మనం గమనించవచ్చు.అక్కడ లోక్సభలో బిజెపిని నిలువరించటానికి బిఆర్ఎస్ కాంగ్రెస్ ఫ్లో కోఆర్డినేషన్ పేరిట లోక్ సభలో కలిసి నడవటం జనం చుసారు .శాసనసభలో కూడా చూసారు.గత సార్వత్రిక, అంతముందు జరిగిన సార్వత్రిక ఎన్నికలు గమనిస్తే ఒక శాసనసభ్యుడు పార్టీ మారితే ఏ స్థాయిలో ఉద్యమిస్తారో,ఏ స్థాయిలో నిలదీస్తారో ,ఏ స్థాయిలో ప్రశ్నిస్తారో అధినాయకత్వం నుంచి మొదలు పెడితే రాష్ట్ర నాయకత్వంతో సహా అక్కడ ఉన్నటువంటి నియోజకవర్గ నాయకుల వరకు నిలదియటం నిలవరించటం అనేది ప్రజాస్వామ్యంలో ఈ రోజు వరకు జరిగినటువంటి ఒక విషయం. కానీ ఈ రాష్ట్రంలో మాత్రం ఎన్నో సార్లు ఫిరాయింపులు కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్ లోకి మూకుమ్మడిగా, హోల్ సేల్ గా జరిగినా కూడా ఒక్క రోజు కూడా మాట్లాడని వారు సోనియా,రాహుల్ ఆనాటి నుంచి ఈనాటి వరకు .సిఎల్పి శాసన మండలి, సిఎల్పి శాసనసభని విలీనం చేసినప్పుడు కూడా ఎదో మొక్కుబడిగా మాట్లాడినటువంటి నాయకులు ఈ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు.వీళ్ళు ప్రత్యామ్నాయం కాదు అని ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. కాబట్టే ప్రత్యామ్నాయ నాయకత్వం వైపు ,ప్రత్యామ్నాయ పార్టీ వైపు చూసారు ఆ రకంగా బిజెపికి బలోపేతం చేయటం కొరకు ఊరూర,గ్రామగ్రామనా తరలి వచ్చినటువంటి ప్రజానీకాన్ని అనేక బిజెపి కార్యక్రమాలలో మనం చూసాము అని తెలిపారు.ఇప్పటికి కూడా కాంగ్రెస్లో సగం మందిని కల్లివేట్ చేస్తుంది ఈ బిఆర్ఎస్ కేసీఆర్.ఆ రకంగా కలిపి ఉంచుతుంది కూడా కేసీఆరే.కాబట్టి ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ కాజాలదు భారతీయ జనతా పార్టీనే అని స్పష్టంగా తెలియచేసున్నాము.అది ప్రజలలో కూడా అనేక విధాలుగా బయట పడిన విషయం తెలిసిందే.ఒక వేళ కర్ణాటక ఫలితాలే ప్రభావితం చేస్తాయి అనుకుంటే ఈ ప్రత్యామ్నాయం అనేది ప్రదానంగా కనపడుతుంది.ఆ ప్రత్యామ్నాయ పాత్ర ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ కు బిజెపి నే ఉంది ఒ రకంగా నడుస్తుంది కాబట్టి ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీనే.కాంగ్రెస్ పార్టీ,బిఆర్ఎస్ పార్టీలు పగటి కలలు కంటున్నాయి. ఆలోచనలు సమాలోచనలు చేస్తూఉన్నారు ఎందుకంటే వారి వ్యూహకర్తలు ,సిద్ధాంతకర్తలు ఒక్కరే కాబట్టి.ఇదీ రాజకీయంగా నడుస్తున్నటువంటి చరిత్ర అని తెలిపారు.

ఇకపోతే కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని 21 రోజుల పాటు చేస్తారంట.ఈ 9 సంవత్సరాల కాలంలో తెలంగాణా ప్రజల్ని ఉద్ధరించారని బాగోగులు చూసారని లేదా ఉద్యమ సమయంలో అనుకున్నది సాదించారన్నట్టుగా వీళ్ళు 21 రోజులపాటు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుతామంటున్నారు వీళ్ళకి ఆ రకంగా జరిపేటువంటి నైతిక హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని భారతీయ జనతా పార్టీ పక్షాన పేర్కొన్నారం. నీళ్ళు, నిదులు,నియామకాలే లక్ష్యంగా సాధిస్తే ఈ రాష్ట్రంలో నీళ్ళు నిదులు ,నియామకాల విషయంలో బహిరంగ చర్చకు ఈ 9 సంవత్సరాలకాలంలో ఆ యొక్క నీటి వాట,కోటాపెంపు విషయంలో కావచ్చు నిదులు ,నియామకాల విషయంలో కావచ్చు ఒక్కొక్క అంశంలో బహిరంగచర్చకు వస్తే దోషిగా ఈ బిఆర్ఎస్ పార్టీనే ప్రజలు నిలబెడతారు అని తెలిపారు.నీళ్ళు నిదులు నియామకాలు గాలికి వదిలి ఈ రాష్ట్రంలో పురోగతి సాదించింది అంటే అది అప్పుల్లో,వీరి యొక్క వ్యాపారాల్లో లీకుల్లో.నీళ్ళు, నిదులు నియామకాలు పోయి బీరు,అప్పులు ,లీకులకూ ప్రతీకగా ఈ ప్రభుత్వం నిలిచిందని పేర్కొన్నారు.

జగన్ తీరుపై మండిపడ్డ పవన్ కళ్యాణ్

అమరావతి మే18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "పాపం పసివాడు" సినిమా పేరును ప్రస్తావిస్తూ జగన్ తీరుపై మండిపడ్డారు. నిన్న బాపట్ల మత్స్యకార సభలో పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని సీఎం విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ జనసేనాని ట్వీట్ చేశారు. తనకు ఏమీ తెలియదు అన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి చెప్పే వాటికే... ''పాపం పసివాడు'' సినిమా తీయాలంటూ పవన్ కళ్యాణ్ చురకలంటించారు. ఇంతకీ పవన్ ఏమన్నారంటే..."మన ఏపీ సీఎంతో ఎవరైనా "పాపం పసివాడు" సినిమా తీస్తారని ఆశిస్తున్నాను. అతను చాలా అమాయకుడు. ఇక్కడ ఒక చిన్న మార్పు మాత్రమే అవసరం. అతని చేతిలో 'సూట్‌కేస్'కి బదులుగా, అతని అక్రమ సంపద కోసం మనీలాండరింగ్‌ని సులభతరం చేసే బహుళ 'సూట్‌కేస్ కంపెనీలను' ఉంచండి. ప్రియమైన ఏపీ సీఎం... మీరు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య లేదా కామ్రేడ్ తరిమెల నాగి రెడ్డి కాదు. మీరు అక్రమంగా సంపాదించిన సంపదతో, ప్రజలపై విరుచుకుపడే హింసతో 'వర్గయుద్ధం' అనే పదాన్ని ఉచ్చరించే హక్కు కూడా మీకు లేదు. ఏదో ఒక రోజు 'రాయలసీమ' మీ నుంచి, మీ గుంపు బారి నుంచి విముక్తి పొందుతుందని ఆశిస్తున్నాను. పాపం పసివాడు సినిమా కథనానికి రాజస్థాన్ ఎడారి ఇసుక దిబ్బలు కావాలి, కానీ ఇసుకను ఏపీలో నది ఒడ్డున వైసీపీ దోచుకుంది. కలెక్షన్ పాయింట్లలో తగినంత ఇసుక దిబ్బలు ఉన్నాయి. చీర్స్!!" అంటూ పవన్ ట్వీట్ చేశారు.

నిన్న బాపట్ల జిల్లా నిజాంపట్నంలో జరిగిన మత్స్యకార భరోసా సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు 175 నియోజకవర్గాలలో బరిలోకి దిగే సత్తా లేదన్నారు. కనీసం 175 స్థానాల్లో చంద్రబాబు పార్టీ రెండో స్థానం కూడా వస్తుందా అని నమ్మకం కూడా చంద్రబాబుకు లేదని తెలిపారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో అభ్యర్థులను పోటీకి పెట్టలేని వారు ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. చంద్రబాబు పార్టీ వెంటిలేటర్‌పై ఉందని.. అందుకే దత్తపుత్రుడుని నమ్ముకున్నారన్నారు.



సొంతగూటికి రాజగోపాల్ రెడ్డి ?

-రాష్ట్రంలో బీజేపీ భవితపై అనుమానం
-మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళ్లాలని రాజగోపాల్‌రెడ్డి యోచన
-3 రోజులుగా అనుచరులతో చర్చలు- మోదీ గ్రాఫ్ పడిపోతోందని వ్యాఖ్యలు

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రకంపనలు తెలంగాణ రాజకీయాల్లో అప్పుడే మొదలయ్యాయా? కాంగ్రె?సను వీడిన నాయకులు పునరాలోచనలో పడుతున్నారా? మొన్నటిదాకా బీజేపీ వైపు చూసిన నేతలంతా మళ్లీ చేయందుకోవడానికే సిద్ధమవుతున్నారా.. అంటే అవుననే తెలుస్తోంది. ఝార్ఖండ్‌లో తన కంపెనీకి రూ.18వేల కోట్ల టెండర్ దక్కడంపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని, ఆయన బహిరంగ క్షమాపణ చెప్తే తాను తిరిగి కాంగ్రె?సలో చేరే విషయమై ఆలోచిస్తానని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీజేపీ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన అనుయాయులతో అన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. బీజేపీలోనే కొనసాగాలా.. మళ్లీ కాంగ్రె?సలోకి వెళ్లాలా అన్న విషయమై రాజగోపాల్ మూడు రోజులుగా అన అనుయాయులతో చర్చిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఈ చర్చల్లో ఆయన కాంగ్రె?సలో చేరడం వైపే మొగ్గు చూపుతున్నారని, అయితే, రేవంత్ క్షమాపణలు చెప్పాలని కోరుకుంటున్నారని పేర్కొన్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తర్వాత బీజేపీ మరింత బలహీనంగా మారిందని, తెలంగాణలో ఆ పార్టీ పుంజుకునే ప్రసక్తి లేదని రాజగోపాల్ తన అనుయాయులతో అన్నారు. ఈటలకు రాష్ట్ర బీజేపీ నాయకత్వం అప్పగించినా..మరో ఆరు నెలల్లోనే ఎన్నికలున్న నేపథ్యంలో పరిస్థితిలో పెద్దగా మార్పు ఉండదని వివరించారు. కాంగ్రెస్ క్రమంగా పుంజుకుంటున్న కారణంగా వేరే పార్టీలవారెవరూ బీజేపీలో చేరబోరని చెప్పారు. జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ గ్రాఫ్ కూడా పడిపోతున్నదని వివరించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 175 సీట్ల కంటే ఎక్కువ రావని రాజగోపాల్ అభిప్రాయ పడ్డారు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోనే బీజేపీకి ఎక్కువ సీట్లు వస్తాయని, మిగతా చోట్ల అంతగా ప్రభావం ఉండకపోవచ్చని అంచనా వేశారు. అయితే, బీజేపీ దయాదాక్షిణ్యాలతోనే తనకు టెండర్ దక్కిందన్న ఆరోపణలను రేవంత్ వెనక్కు తీసుకొని, బహిరంగ క్షమాపణ చెప్తే అప్పుడు కాంగ్రె?సలో చేరే విషయమై ఆలోచించవచ్చునని రాజగోపాల్ అనుయాయులకు చెప్పారు.

నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సుమారు వంద ప్రదేశాల్లో సోదాలు

న్యూఢిల్లీ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీఇవాళ సుమారు వంద ప్రదేశాల్లో సోదాలు చేపట్టింది. నిషేధిత వేర్పాటువాద గ్రూపు సిక్స్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జే) సభ్యుడు జస్విందర్ సింగ్ ముల్తానీకి లింకు ఉన్న ప్రదేశాల్లో ఎన్ఐఏ తనిఖీలు చేస్తోంది. దాదాపు ఆరు రాష్ట్రాల్లో ఆ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్, పంజాబ్, రాజస్తాన్, యూపీ, మధ్యప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.చండీఘడ్‌లో గత ఏడాది మోడల్ బురెయిల్ జైలు వద్ద బాంబు పెట్టిన కేసులో జస్విందర్ సింగ్ ముల్తానీ అనుమానితుడు. లుథియానా కోర్టు పేలుడు ఘటనలో మాస్టర్‌మైండ్ అయిన అతన్ని 2021లో జర్మనీలో అరెస్టు చేశారు. టెర్రర్, నార్కోటిక్స్, స్మగ్లింగ్, గ్యాంగ్‌స్టర్ కేసుల్లో భాగంగా ఇవాళ ఎన్ఐఏ సోదాలు చేస్తోంది. విదేశాల్లో ఉంటున్న గ్యాంగ్‌స్టర్లు.. ఖలిస్తానీ గ్రూపులకు ఫండింగ్ చేస్తూ ఉగ్రకార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు ఆరోపిస్తున్నారు.ఎన్ఐఏకు చెందిన సుమారు 200 రెడ్ టీమ్ సభ్యులు సోదాల్లో పాల్గొంటున్నారు. ఎస్ఎఫ్‌జే వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నుకు సన్నిహితుడి జస్విందర్. రైతు నేత బల్బీర్ సింగ్ రాజేవాల్‌ను సింగూ బోర్డర్ వద్ద చంపాలని జస్విందర్ ప్లాన్ చేశాడు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

-వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్

'నిర్వహణీయ నీలి ఆర్థిక వ్యవస్థకు శాస్త్రీయ సవాళ్లు, అవకాశాలు' పై దయ్యు జి20 పరిశోధన

న్యూఢిల్లీ, మే18:నిర్వహణీయ నీలి ఆర్థిక వ్యవస్థ నిర్మాణం కోసం తీసుకోవలసిన చర్యలు, మార్గాలను గురించి దయ్యు (దయ్యు, డామన్, నాగర్ హవేలీ)లో జరిగే జి20 ఆర్ఐఐజి సమ్మేళనంలో చర్చిస్తారు.

జి20 ఆర్ఐఐజి అధ్యక్షుడిగా ఉన్న భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ కార్యదర్శి డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తారు. భారత ప్రభుత్వ భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ ఈ సమ్మేళనానికి సమన్వయకర్త. 35 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు నలభై మంది భారతీయ నిపుణులు, ప్రతినిధులు మరియు ఆహ్వానితులు సమ్మేళనంలో పాల్గొంటారు. భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. రవిచంద్రన్ సమావేశాన్ని సమన్వయ పరుస్తారు.

2023 జి20 అధ్యక్ష స్థానంలో ఇండియా ఉన్న సందర్భంలో ఆర్ఐఐజి చేపట్టిన ఇతివృత్తం 'న్యాయబద్ధ సమాజం కోసం పరిశోధన, కొత్త కల్పన'. ఇండియా జి20 అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆర్ఐఐజి ప్రాధాన్యతా క్షేత్రాలు: తి) నిర్వహణీయ ఇంధన పదార్థాలు తితి) వృత్త జీవ ఆర్థిక వ్యవస్థ తితితి) ఇంధన పరివర్తన కోసం పర్యావరణ కొత్త కల్పనలు మరియు తిల) నిర్వహణీయ నీలి ఆర్థిక వ్యవస్థకు శాస్త్రీయ సవాళ్లు మరియు అవకాశాలు.

నిర్వహణీయ ఇంధన పదార్థాలు; వృత్త జీవ ఆర్థిక వ్యవస్థ; ఇంధన పరివర్తన కోసం పర్యావరణ కొత్త కల్పనలు క్షేత్రాల గురించి ఇదివరకే పరుసగా రాంచీ, డిబ్రూగర్, ధర్మశాలలో ఆర్ఐఐజి సమ్మేళనాలు నిర్వహించడం జరిగింది.

నీలి ఆర్థిక వ్యవస్థపై దయ్యు జి20 ఆర్ఐఐజి సమ్మేళనం దిగువ పేర్కొన్న అనేక కీలక ఉప అంశాలపై సభ్య దేశాల మధ్య జ్ఞాన మార్పిడి మంచి అనుభవాలు పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడానికి ప్రోత్సహిస్తుంది. ఎ) నీలి ఆర్థికరంగం మరియు అవకాశాలు; బి) సముద్ర కాలుష్యం; సి) తీరప్రాంత మరియు సముద్ర పర్యావరణ వ్యవస్థ మరియు జీవ వైవిధ్యం; డి) పరిశీలనలు, దత్తాంశాలు మరియు సమాచార సర్వీసులు; ఈ) తీరప్రాంత మరియు సముద్ర ప్రదేశ ప్రణాళిక; ఎఫ్) సముద్ర లోతుల్లో అన్వేషణ, సముద్రం ఒడ్డున కొత్త మరియు అక్షయ ఇంధనం మరియు జి) నీలి ఆర్థిక వ్యవస్థ విధానాలు మరియు వ్యూహాలు.

అమృత్ సరోవర్ కార్యక్రమం పురోగతిని, పర్యవేక్షణను సమీక్షించిన అత్యున్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించిన గ్రామీణాభివృద్ధి శాఖ

న్యూఢిల్లీ, మే18:అమృత్ సరోవర్ కార్యక్రమం పురోగతిని, పర్యవేక్షణను సమీక్షించేందుకు బుధవారం ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి సమావేశానికి గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ శైలేష్ కుమార్ సింగ్ అధ్యక్షత వహించారు. అదనపు కార్యదర్శి, ప్రిన్సిపల్ కార్యదర్శి, కార్యదర్శి, అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శులు, మిషన్ అమృత్ సరోవర్ రాష్ట్ర స్థాయి నోడల్ అధికారులు; వివిధ జిల్లాల నోడల్ అధికారులతో పాటు డిఎం/ డిసి/ సిఇఓలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పూర్తయిన అమృత్ సరోవర్ ల సుస్థిరత దీర్ఘకాలం ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరూ తుది నాణ్యత పరీక్షలు నిర్వహించాలని గ్రామీణాభివృద్ధి కార్యదర్శి సూచించారు. అధీకృత అధికారులు జిల్లాలోని ఇతర బ్లాక్ లకు చెందిన వారై ఉండాలని కూడా ఆయన నొక్కి చెప్పారు. మహాత్మాగాంధీ ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో లేదా సోషల్ ఆడిట్ తప్పనిసరి అయిన పథకాల ద్వారా నిర్మించిన/ పునరుజ్జీవింపచేసిన అమృత్ సరోవర్ల పరిశీలనకు సోషల్ ఆడిట్ టీమ్ లను పంపనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల టీమ్ లు ముందుగా తనిఖీ అయిన సైట్ల శాంపిల్ పరీక్ష నిర్వహిస్తారు. ఇవి కాకుండా ఎంపిక చేసిన పూర్తయిన అమృత్ సరోవర్ల తనిఖీకి జాతీయ స్థాయి పర్యవేక్షకులను (ఎన్ఎల్ఎం) నియమిస్తారు. తనిఖీల వివరాలు తెలియచేయడానికి ఒక యాప్ ను కూడా అభివృద్ధి చేశారు.

పూర్తయిన అమృత్ సరోవర్ల న్నింటినీ రుతుపవనాలు రావడానికి ముందే అంటే 2023 జూన్ 10వ తేదీ నాటికి ముందే భౌతికంగా తనిఖీ చేయడానికి అన్ని రాష్ట్రాలు/ యుటిలు తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అందుకు అనుగుణంగా తగు చర్యలు తీసుకుంటాయి. తనిఖీలో ఏవైనా లోపాలను గుర్తించినట్టయితే మెరుగుదలకు తగు దిద్దుబాటు చర్యలు చేపడతారు.

మిషన్ అమృత్ సరోవర్ ను ప్రధానమంత్రి 2022 ఏప్రిల్ 24వ తేదీన ప్రారంభించారు. ప్రతీ ఒక్క జిల్లాలోనూ కనీసం 75 అమృత్ సరోవర్లను నిర్మించడం/ పునరుజ్జీవింపచేయడం ద్వారా స్థిరమైన జలవనరులు అందుబాటులోకి తేవడం దీని లక్ష్యం. మిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా దేశంలో 50,000 అమృత్ సరోవర్ల నిర్మాణ లక్ష్యం పూర్తయింది.

ప్రభుత్వంలోని అన్నిశాఖలను భాగస్వాములను చేసుకుంటూ ఈ మిషన్ అమలు పరుస్తున్నారు. 8 కేంద్రప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/ డిపార్ట్ మెంట్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్నాయి. అవి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, భూ వనరుల మంత్రిత్వశాఖ; తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వ శాఖ, జలవనరుల మంత్రిత్వ శాఖ, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, అటవీ మంత్రిత్వ శాఖ; పర్యావరణం, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, రైల్వే మంత్రిత్వ శాఖ; రోడ్డు, రవాణా, హైవేల మంత్రిత్వ శాఖ. వాటితో పాటు భాస్కరాచార్య నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ అప్లికేషన్ అండ్ జియో-ఇన్ఫర్మాటిక్స్ (బిఐఎస్ఏజి-ఎన్) మిషన్ టెక్నికల్ భాగస్వామిగా ఉంది. రాష్ట్రాల సొంత పథకాలతో పాటు మహాత్మాగాంధీ ఎన్ఆర్ఇజిఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు; వాటర్ షెడ్ డెవలప్ మెంట్, హర్ ఖేత్ కో పానీ వంటి పిఎంఎస్ కెవైసబ్ స్కీమ్ ల ద్వారా రాష్ట్రాలు, జిల్లాలు కేంద్రగా మిషన్ పని చేస్తుంది. ఈ ప్రయత్నాలకు మద్దతుగా పౌరులు, ప్రభుత్వేతర వనరుల నుంచి నిధులు సమీకరించడాన్ని కూడా ఈ మిషన్ ప్రోత్సహిస్తుంది.

ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో 8వ అఖిలభారత పెన్షన్ అదాలత్

న్యూఢిల్లీ, మే18:ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ఇవాళ 8వ అఖిలభారత పెన్షన్ అదాలత్ నిర్వహించిన నేపథ్యంలో వివిధ శాఖల మధ్య సంప్రదింపులు- సమన్వయం ద్వారా 50 దీర్ఘకాలిక కేసులు పరిష్కృతమయ్యాయి. వీటిలో 12కుపైగా కేసుల విచారణకు పెన్షన్లు-పెన్షనర్ల సంక్షేమ విభాగం కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాస్ స్వయంగా అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా ఈ కేసులపై నివేదిక సమర్పించాలని రక్షణ, హోమ్, ఆరోగ్యం, పౌర విమానయానం, తపాలా, యువజన-క్రీడా వ్యవహారాలు, సమాచార-ప్రసార తదితర మంత్రిత్వ శాఖలను ఆయన కోరారు.

ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ- పెన్షన్ అదాలత్‌లో భాగంగా 50వ 'రిటైర్మెంట్ పూర్వ కౌన్సెలింగ్' (పిఆర్సి) కార్యశాలను కూడా నిర్వహించిన నేపథ్యంలో ఈ రోజుకు ప్రాధాన్యం ఏర్పడిందని ఆయన అన్నారు. పెన్షనర్లకు తీవ్ర ఆర్థిక భద్రత సమస్యల పరిస్థితి ఉంటుంది కాబట్టి వారికి సకాలంలో పెన్షన్ల చెల్లింపు, 'సీజీహెచ్' పథకం ద్వారా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవల భరోసా కల్పన ఈ కార్యశాల జంట లక్ష్యాలని వివరించారు. దేశంలో పెన్షన్లు పంపిణీ చేసే 18 బ్యాంకులు తొలిసారి 'పిఆర్సి'లో పాల్గొని, తమ ఉత్పత్తులను ప్రదర్శించాయని ఆయన తెలిపారు. అన్ని మంత్రిత్వశాఖలు/విభాగాల పరిధిలో రాబోయే 12 నెలల వ్యవధిలో ఉద్యోగ విరమణ చేసే 1200 మంది అధికారుల కోసం 50వ 'పిఆర్సి' కార్యశాల నిర్వహించబడిందని వెల్లడించారు.

దేశవ్యాప్తంగా 70 ప్రదేశాల్లో పెన్షన్ అదాలత్‌ను వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా అనుసంధానించారు. ఈ వేదికపై వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు సంక్లిష్ట కేసుల విచారణను చేపట్టాయి. కాగా, పెన్షన్లు-పెన్షనర్ల సంక్షేమ విభాగం ఇప్పటిదాకా 7 సార్లు అఖిలభారత పెన్షన్ అదాలత్ నిర్వహించింది. వీటి ద్వారా 24,218 కేసులు విచారణకు స్వీకరించగా 17,235 పరిష్కృతమయ్యాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వాన ఈ ఏడాది ఫిబ్రవరిలో మేధోమథన శిబిరం నిర్వహించడాన్ని శ్రీ శ్రీనివాస్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యక్ష పరిష్కార సమూనాలను రూపొందించాల్సిందిగా పిలుపునిచ్చారని పేర్కొన్నారు. తదనుగుణంగా పెన్షన్ల ప్రత్యక్ష చెల్లింపు ప్రక్రియ డిజిటలీకరణ దిశగా అన్ని మంత్రిత్వ శాఖలూ 'భవిష్య' సాఫ్ట్ వేర్ వినియోగించడాన్ని తప్పనిసరి చేసినట్లు తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ పోర్టళ్లలో 'భవిష్య' వ్యవస్థ ఒకటని కార్యదర్శి వెల్లడించారు. ఈ మేరకు 2021నాటి 'ఎన్ఇఎస్‌డిఎ' మూల్యాంకనం ప్రకారం ఇది అన్ని కేంద్ర ప్రభుత్వ ఇ-పరిపాలన సేవాప్రదాన పోర్టళ్లలో 3వ స్థానం పొందిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెన్షన్లు-పెన్షనర్ల సంక్షేమ విభాగం అదనపు కార్యదర్శి శ్రీ ఎస్.ఎన్.మాధుర్ స్వాగతోపన్యాసం చేశారు. త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న కేంద్ర ప్రభుత్వ పౌర ఉద్యోగులకు ఈ కార్యశాల ఎంతో ప్రయోజనకరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రిటైర్మెంట్ ప్రయోజనాలతోపాటు సకాలంలో పెన్షన్ పొందడానికి అవసరమైన ప్రక్రియల గురించి ఈ కార్యక్రమం వివరిస్తుందన్నారు. ఈ మేరకు 'భవిష్య' పోర్టల్ పని విధానం, ఈ వేదికపై పెన్షన్ ఫారం నింపడం వంటివాటిపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. అలాగే రిటైరయ్యాక అందే 'సీజీహెచ్ఎస్'/నిర్దిష్ట వైద్య భత్యాలు, వృద్ధులు/పెన్షనర్లకు లభించే ఆదాయపు పన్ను ప్రోత్సాహకాలు, 'డిఎల్సి', ఫేస్ అథెంటికేషన్, పెన్షనర్ల సంఘాలు, ఉద్యోగంలో ఉండగా విశిష్ట సేవల వివరాలు తెలిపే 'అనుభవ్' వేదిక తదితరాల గురించి ఈ కార్యశాల సమగ్ర సమాచారం ఇస్తుందని చెప్పారు.

పెన్షన్లు-పెన్షనర్ల సంక్షేమ విభాగం ఇప్పటిదాకా 49 'పిఆర్సి' కార్యశాలలు నిర్వహించింది. వీటిలో 29 ఢిల్లీలోని వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలకు సంబంధించినవి కాగా, మిగిలినవి న్యూఢిల్లీ, జలంధర్, షిల్లాంగ్, కోల్‌కతా, తేకన్‌పూర్, జమ్ము, జోధ్‌పూర్, గువహాటి ప్రాంతాల్లో గల సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, అస్సాం రైఫిల్స్ వంటి కేంద్ర సాయుధ పోలీసు బలగాల సిబ్బంది కోసం నిర్వహించారు. ఈ 20 కార్యశాలల్లో 6,972 మంది రిటైర్ కాబోయే సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో పెన్షనర్లందరి జీవన సౌలభ్యం దిశగా తమ పరిధిలోని అన్ని పోర్టళ్లనూ ఏకీకృతం చేయడంలోగల హేతుబద్ధతను ఈ విభాగం గుర్తించింది. తదనుగుణంగా పెన్షన్ చెల్లించే బ్యాంకు పోర్టళ్లుసహా 'అనుభవ్', సి-పెన్‌గ్రామ్స్, సీజీహెచ్ఎస్' వగైరాలను కొత్తగా రూపొందించిన 'సమీకృత పెన్షన్ పోర్టల్' (స్థబిబిజూబ://తిజూవనిబతినీని.నితిఇ.తిని)లో ఏకీకృతం చేయనుంది. ఇందులో భాగంగా 'ఎస్‌బిఐ', కెనరా బ్యాంకుల పెన్షన్ సేవా పోర్టళ్లను 'భవిష్య పోర్టల్'తో ఏకీకృతం చేసే పని ఇప్పటికే పూర్తయింది. దీంతో పెన్షనర్లు ఇకపై తమ పెన్షన్ స్లిప్, లైఫ్ సర్టిఫికేట్/ ఫారం-16 సమర్పణ స్థితి వంటి వివరాలను సమీకృత పోర్టల్ ద్వారా పొందగలుగుతారు. దేశంలో పెన్షన్ పంపిణీ చేసే మొత్తం 18 బ్యాంకులూ ఈ సమీకృత పోర్టల్‌లో విలీనం చేయబడతాయి.

పెన్షన్లు-పెన్షనర్ల సంక్షేమ విభాగం 2017 నుంచి ప్రయోగాత్మకంగా పెన్షన్ అదాలత్ నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ మరుసటి ఏడాది (2018)లోనే జాతీయ పెన్షన్ అదాలత్‌ను నిర్వహించింది. నిర్దిష్ట సమస్య విషయంలో సంబంధిత భాగస్వాములందర్నీ ఉమ్మడి వేదికపైకి తెచ్చి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయడం ద్వారా సకాలంలో పెన్షన్ చెల్లింపు ప్రారంభమయ్యేలా శ్రద్ధ వహించడమే ఈ కార్యక్రమంలో అనుసరిస్తున్న విధానం.

ప్రతిభ వెలికితీసేందుకే క్రీడలు : ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

మహబూబ్‌నగర్, మే18: క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసెందుకే క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం జరిగినీదని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పంజుగుల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీలను రాఘవేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి మాట్లాడారు. క్రీడలతో దేహదారుఢ్యానీ, స్నేహ సంబంధాలు, మనసికోలాసం కలుగుతాయన్నారు. గ్రామీణ క్రీడాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత అందరిపై ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటేలా క్రీడాలను నిర్వహించుకోవాలని రాఘవేందర్ రెడ్డి సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్తులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మోదీ మంత్రివర్గంలో స్వల్ప మార్పులు

- భూగోళ శాస్త్రాల మంత్రిత్వ శాఖ మంత్రిగా కిరణ్ రిజిజు

-అర్జున్ రామ్ మేఘవాల్‌కు న్యాయ శాఖ

న్యూఢిల్లీ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంత్రివర్గంలో స్వల్ప మార్పులు జరిగాయి. న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ను ఆ పదవి నుంచి తొలగించి, ఆయనకు భూగోళ శాస్త్రాల మంత్రిత్వ శాఖను అప్పగించారు. న్యాయ శాఖను అర్జున్ రామ్ మేఘవాల్‌కు అప్పగించారు. మోదీ సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దీనికి సంబంధించిన ఆదేశాలను జారీ చేశారు. మేఘ్‌వాల్‌కు ప్రస్తుతం ఉన్న శాఖలతోపాటు అదనంగా న్యాయ శాఖను అప్పగించారు. ఈ ఆశ్చర్యకర పరిణామాన్ని రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో వెల్లడించింది.అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రస్తుతం పార్లమెంటరీ వ్యవహారాలు, సాంస్కృతిక శాఖల సహాయ మంత్రిగా పని చేస్తున్నారు. గతంలో ఆయన చీఫ్ విప్‌గానూ, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగానూ పని చేశారు. ఆయన రాజస్థాన్‌లోని బికనీర్ నియోజకవర్గం నుంచి 2009లో లోక్‌సభ సభ్యునిగా మొదటిసారి గెలిచారు. ఆయనకు 2013లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం లభించింది. తాజా మార్పుల ప్రకారం అర్జున్ రామ్ మేఘ్‌వాల్ న్యాయ శాఖ సహాయ మంత్రిగా, ఇండిపెండెంట్ ఛార్జ్‌తో వ్యవహరిస్తారు. సుప్రీంకోర్టు కొలీజియం విధానంతో కిరణ్ రిజిజు ఘర్షణ పడిన నేపథ్యంలో ఆయన న్యాయ శాఖ మంత్రి పదవిని కోల్పోయారు. న్యాయమూర్తులను నియమించే కొలీజియం విధానం పారదర్శకంగా లేదని కిరణ్ రిజిజు ఆరోపించిన సంగతి తెలిసిందే.ఇప్పటి వరకు భూగోళ శాస్త్రాల మంత్రిత్వ శాఖను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ నిర్వహించారు. ఈ శాఖను కిరణ్ రిజిజుకు అప్పగించారు. కిరణ్ రిజిజు న్యాయ మంత్రి పదవిని 2021 జూలై 8న చేపట్టారు. ఆయన 2019 మే నుంచి 2021 జూలై వరకు యువ జన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జి)గా వ్యవహరించారు.

గృహ నిర్మాణశాఖపై జగన్ సమీక్ష - సీఆర్డీయేలో పనులు వేగవంతం చేయాలని ఆదేశం

అమరావతి, మే18: సీఆర్డీయే ప్రాంతంలో పేదలకు ఇళ్లనిర్మాణ పనులు వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు సూచించారు. ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన అనంతరం వేగంగా నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లేలా కార్యాచరణ చేయాలని కోరారు. గృహనిర్మాణశాఖపై సీఎం జగన్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై సీఎంకు అధికారులు వివరాలందించారు. గడిచిన 45 రోజుల్లో హౌసింగ్ కోసం రూ.1085 కోట్లు ఖర్చు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, ఇళ్లులేని నిరుపేదలకు సాధ్యమైనంత త్వరగా ఇళ్లు కట్టించి అప్పగించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పేదలకు ఎంత త్వరగా ఇళ్లు సమకూరిస్తే.. వారి జీవితాలు అంత బాగుపడతాయని సీఎం అన్నారు. సీఆర్డీయే ప్రాంతంలో పట్టాల పంపిణీకి అన్నిరకాల చర్యలు తీసుకున్నామన్న అధికారులు సీఎం జగన్ కు తెలిపారు. ల్యాండ్ లెవలింగ్ పనులు చేశామన్నారు. సీఆర్డీయే ప్రాంతంలో ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంతో పాటుగా నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేయాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూల పు సురేష్ తో పాటు పలు శాఖల అధికారులు, స్పెషల్ సీఎస్ లు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మిషన్ భగీరథతో స్వచ్ఛమైన నీరు

నిజామాబాద్, మే18: ధర్పల్లి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి ట్యాంకులను, పైపుల ద్వారా నీటి సరఫరాను, హైదరాబాద్ ఇంజనీర్లు సీఈ ఎల్.రామచంద్రన్ ఆధ్వర్యంలో జిల్లా ఇంజనీర్లు, ధర్పల్లి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించడానికి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం ప్రజలకు ఎలా ఉపయోగపడుతుందో, గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా ప్రజల దగ్గరకు చేరుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. ట్యాంకుల ద్వారా స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాను పరిశీలించడానికి వచ్చినట్లు వారు తెలిపారు. నీటి ట్యాంకులు పైపుల ద్వారా నీటి సరఫరాను పరిశీలించిన వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల్రాజ్, బీఆర్ఎస్ నాయకులు హనుమంత్ రెడ్డి, ఇంజనీర్లు రాజేందర్, నరేష్ బాబు, అరుణ్, కార్యదర్శి సైఫుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ గంగాదాసు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఒడిషాలో రూ 8000 కోట్ల రూపాయల విలువగల పలు రైల్వే ప్రాజెక్టులకు శంకు స్థాపన

న్యూఢిల్లీ, మే18:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, రూ 8000 కోట్ల రూపాయలకు పైగా విలువగల పలు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ,జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని 2023 మే 18 వతదీ మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి పూరీ,హౌరా లమధ్య వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలును జండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు ఒడిషా లో ఖోర్ధా,కటక్, జైపూర్, భద్రక్, బాలాసోర్ జిల్లాలమీదుగా ,పశ్చిమబెంగాల్లోని పశ్చిమ మిద్నపూర్ పూర్వ మిద్నపూర్ జిల్లాల మీదుగా వెళుతుంది. ఈ రైలు వేగంగా వెళ్లడమే కాక సౌకర్యవంతప్రయాణానికి వీలు కల్పిస్తుంది. దీనితో ఈ ప్రాంతంలో పర్యాటకం వృద్ధిచెందడమే కాక, ఇది ఈ ప్రాంత ఆర్థికాభివృద్ధిని పెంపొందిస్తుంది.

ప్రధానమంత్రి పూరి, కటక్ రైల్వే స్టేషన్ల పునర్ అభివృద్ధి కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తారు. ఈ పునర్ అభివృద్ధి జరిగే రైల్వే స్టేషన్లలో అధునాతన సదుపాయాలు కల్పించడంతోపాటు, రైల్వే ప్రయాణికులకు ప్రపంచశ్రేణి సదుపాయాలు అందుబాటులోకి తేనున్నారు. ప్రధానమంత్రి ఒడిషాలో 100 శాతం పూర్తయిన రైల్వే నెట్ వర్క్ విద్యుదీకరణ ను జాతికి అంకితం చేస్తారు.

ఇది ఆపరేటింగ్ , మెయింటినెన్స్ ఖర్చులను క్రూడ్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గిస్తుంది.

ప్రధానమంత్రి, సంబల్ పూర్ టిట్లఘర్ రైల్వేలైన్ డబ్లింగ్ పనులను కూడా జాతికి అంకితం చేయనన్నారు. అంగుల్ సుకిందా మధ్య కొత్త బ్రాడ్గేజ్ రైల్వే లైన్ను, మనోహర్పూర్- రూర్కేలా -ఝార్సూడ -జామ్ము లను కలుపుతూ మూడవ లైను, బీచుపల్లి, జార్తర్ భాలమధ్య కొత్త బ్రాడ్గేజ్ లైన్ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేయనున్నారు.

ఇవి పెరిగిన ట్రాఫిక్ డిమాండ్ అవసరాలను తీరుస్తాయి. ఫలితంగా ఒడిషాలో స్టీలు, విద్యుత్, మైనింగ్ రంగాలలోనూ పారిశ్రామికాభివృద్ధికి వీలు కలిగిస్తుంది.అలాగే ఈ రైల్వే సెక్షన్లలో ప్రయాణికుల ట్రాఫిక్కు సంబంధించి ఒత్తిడిని తగ్గిస్తుంది.

ఎపిలో ట్రాన్స్‌జెండర్స్ ప్రొటెక్షన్ సెల్ 'స్వాభిమాన్' ఏర్పాటు

అమరావతి, మే18: ట్రాన్స్ జెండర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాలతో సీఐడి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌జెండర్స్ ప్రొటెక్షన్ సెల్‌కు 'స్వాభిమాన్' అనే నామకరణం జరిగింది. ట్రాన్స్‌జెండర్ల రక్షణకు వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా '1091' హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ బుధవారం ప్రారంభించారు. ఈ హెల్ప్‌లైన్ పని తీరుపై సీఐడి రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్‌లను హేళన చేయడం, వారిని అవమానించడం, వారి వైకల్యాన్ని రాజకీయ పరిభాషలో ఎదుటివారిని తిట్టడానికి ఉపయోగించడం చాలా బాధాకరం అన్నారు. ట్రాన్స్ జెం డర్‌ల భద్రతకు, రక్షణకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలి పారు. వీరు కూడా ప్రేమ పేరుతో మోసపోవడం దీంతో చాలా మంది ఆత్మహత్యలు, హత్యలకు గురవుతున్నారన్నారు. వాటిని నిరో ధించేందుకు స్వాభిమాన్ దోహద పడుతుందన్నారు. ట్రాన్స్‌జెండర్ లకు కూడా ఆత్మాభిమానం ఉంటు-ందని అందుకే ఈ హెల్ప్‌లైన్ పేరు ను 'స్వాభిమా నం'గా నామకరణం చేయడం జరిగిందన్నారు. ట్రాన్స్‌జె ండర్లు ఆర్థిక పరమైన అభివృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్ర స్థాయి ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ సెల్ నోడల్ అధికారి, సీఐడి ఎస్పీ కెజీవి సరిత మాట్లాడుతూ స్వాభిమాన్ ద్వారా ట్రాన్స్‌జెండర్స్ ఫిర్యా దులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సీఐడి పని చేస్తుందని తెలిపారు. కౌన్సిలింగ్‌తోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవ డం జరుగుతుందన్నారు. సిఐడి ఎస్పీ హర్షవర్ధన్ రాజు మా ట్లాడుతూ ట్రాన్స్‌జండర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న సంక్షేమ పథకాల వివరించారు.

బీజేపీ ఎంపీని తక్షణమే అరెస్టు చేయాలి.. రెజ్లర్ల ఆందోళనకు ప్రజాసంఘాల మద్దతు

అమరావతి, మే18:కర్నూల్ నగరంలోని అవుట్ డోర్ స్టేడియం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రెజ్లర్ల క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్

స్టాలిన్ ప్రభుత్వ తీపి కబురు

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 4 శాతం డీఏ పెంపు

–స్టాలిన్ ప్రభుత్వ తీపి కబురు

చెన్నై మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు స్టాలిన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురందించింది. వారికి 4 శాతం డీఏ పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ డీఏ పెంపు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛన్‌దారులు, కుటుంబ పింఛన్‌దారులు లబ్ధిపొందుతారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవు భత్యం పెంచినప్పుడల్లా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కూడా పెంచడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో మార్చిలో కేంద్రప్రభుత్వం తన ఉద్యోగులకు నాలుగు శాతం కరవు భత్యాన్ని పెంచింది. ఆ కరవు భత్యం పెంపు గత జనవరి ఒకటి నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అయితే రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అప్పటివరకూ చెల్లించాల్సిన కరవుభత్యాన్ని జనవరి లో నాలుగు శాతానికి పెంచింది. అంటే కరవుభత్యాన్ని 34 శాతం నుండి 38 శాతానికి పెంచుతూ ముఖ్యమంత్రి స్టాలిన్ ఉత్తర్వు వెలువరించారు. ఈ కారణంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లు రాష్ట్రం నాలుగు శాతం కరవు భత్యాన్ని వచ్చే జూన్‌లోనే అమలు చేస్తుందని ఉద్యోగులు, ఉపాధ్యాయులు భావించారు. అయితే ఉన్నట్టుండి ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కరవు భత్యాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా ఈ పెంచిన కరవు భత్యం ఏప్రిల్ 1నుంచి వర్తింపజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తున్నారని, అందుకే వారికి తగిన సదుపాయాలు కల్పిస్తున్నట్టు స్టాలిన్ పేర్కొన్నారు. మునుపటి అన్నాడీఎంకే అసమర్థపాలన, కరోనా లాక్‌డౌన్ తదితర కారణాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేకున్నా ఉద్యోగులు, ఉపాధ్యాయుల డిమాండ్లన ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ డీఏ పెంపు వల్ల ప్రభుత్వానికి రూ. 2,366.82 కోట్ల మేరకు అదనపు భారం పడనుంది.

ఏపిలో టీడీపీ, జనసేన పార్టీలతో తాము కలిసి పనిచేస్తున్నాం

– పొత్తులపై స్పష్టత నిచ్చిన సీబీఐ నేత రామకృష్ణ

విజయవాడ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్): సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీల పొత్తుల అంశం చర్చనీయాంశంగా మారింది. ఎవరు ఎవరితో పొత్తులు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగనున్నారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో సీబీఐ నేత రామకృష్ణ పొత్తులపై స్పష్టత నిచ్చారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన పార్టీలతో తాము కలిసి పని చేస్తున్నామని అన్నారు. తామందరం కలిసి 2024లో పోటీ చేస్తామని తేల్చిచెప్పారు. బీజేపీతో కలిసి పోటీ చేయద్దని పవన్ కళ్యాణ్‌కు చెపుతామన్నారు. పాచిపోయిన లడ్డులు, మంచి లడ్డులు ఎలా అయ్యాయో పవన్ కళ్యాణ్ చెప్పాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

ఆ జీవో ఇస్తామనడం పోలీస్ రాజ్యం నడపాలనా?...

రామకృష్ణ ఇంకా మాట్లాడుతూ.. పోలీసుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడేలా జీఓ 1 ఉందని మండిపడ్డారు. విజ్ఞత లేకుండా మరల జీఓ ఇస్తామనడం పోలీసు రాజ్యం నడపాలనా అంటూ ప్రశ్నించారు. పోలీసు రాజ్యం నడపడానికి సీఎం అవసరమా అని మండిపడ్డారు. పోలీసు రాజ్యం నడపాలంటే డీజీపీని సీఎం సీట్లో కూర్చోబెట్టాలన్నారు. కొత్త జీఓ తెస్తే తాము ప్రత్యక్ష ఆందోళనకు సమాయుత్తం అవుతామని హెచ్చరించారు. ఇళ్ళ స్థలాల అంశం కంటే ముందు అమరావతి రాజధాని ఉందా లేదా చెప్పాలన్నారు. రాజధాని విశాఖపట్నమా?.. అమరావతా?.. స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. "సెంటు భూమి ఏం చేసుకోవాలి... నీ బాత్ రూం అంత కూడా పేదవాడికి ఇవ్వరా" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవారిని బిక్షగాళ్ళుగా మారుస్తున్నారన్నారు. ఇందిరా గాంధీ హయాంలో 5 సెంట్లు ఇచ్చారని... రెండు లేదా మూడు సెంట్లు ఇవ్వాలని.. పేదలకు ఇసుక, సిమెంట్ ఉచితంగా ఇచ్చి.. ఒకొక్కరికి 5 లక్షలు ఇవ్వాలన్నారు. పోలవరంపై కేంద్రంతో సీఎం జగన్ మాట్లాడాలని రామకృష్ణ పేర్కొన్నారు.

2025 నాటికి రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న 7.5 కోట్ల మందిని

పి హెచ్ సి ల ద్వారా స్టాండర్డ్ కేర్ పై ఉంచుతాం

న్యూఢిల్లీ, మే18:ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 నాటికి రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న 7.5 కోట్ల మందిని ప్రామాణిక సంరక్షణలో ఉంచే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నేడికడ శ్రీకారం చుట్టింది.

జి-20 కో బ్రాండెడ్ ఈవెంట్ గా కేంద్ర 'రక్తపోటు, మధుమేహం నివారణ, నిర్వహణను వేగవంతం చేయడం' పై ఆరోగ్య మంత్రిత్వ శాఖ, డబ్ల్యూహెచ్ ఒ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్ గోపాలకృష్ణన్ సమక్షంలో నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్ ఈ విషయం ప్రకటించారు. ఈ విషయాన్ని ప్రకటించారు. డబ్ల్యూహెచ్ ఒ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రెయేసస్, డబ్ల్యూహెచ్ ఒ సియరో డైరెక్టర్ డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్ ఇందులో వర్చువల్ గా ప్రసంగించారు.

ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ స్థాయిలో ప్రారంభమయ్యే కమ్యూనిటీ ఆధారిత విధానంతో ప్రపంచంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో ఎన్ సి డిల అతిపెద్ద విస్తరణ ఇదేనని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. వనరులను కేటాయించడం, సామర్థ్యాన్ని పెంచడం, సమీకరణ , బహుళ రంగాల సహకారం ద్వారా ఎన్ సి డి లను పరిష్కరించడానికి ప్రభుత్వ స్పష్టమైన సంకల్పాన్ని ఇది సూచిస్తుంది అని ఆయన అన్నారు. 'గౌరవ ప్రధాన మంత్రి నాయకత్వంలో, అమృత్ కాలములో రాబోయే 25 సంవత్సరాలలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని కృతనిశ్చయంతో ఉంది.

అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఆయుర్దాయం, మాతాశిశు మరణాల రేటు, ఎన్ సి డి లు వంటి సామాజిక సూచికల్లో ఫలితాలను సాధించేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోంది' అని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ 2023-2024 అవుట్ కం బడ్జెట్ డాక్యుమెంట్ మొదటిసారిగా రక్తపోటు ,డయాబెటిస్ చికిత్సను ప్రవేశపెట్టింది, ఇది అధిక రక్తపోటు , డయాబెటిస్ కవరేజ్ సేవలను పెంచడానికి ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఎన్ సి డిలపై పోరాటం ప్రాథమిక ఆరోగ్య స్థాయి ద్వారా జరగాలని, 1.5 లక్షలకు పైగా హెచ్ డబ్ల్యు సి ల ఏర్పాటు, టెలిమెడిసిన్ ,డిజిటల్ ఆరోగ్య సేవలను అమలు చేయడం ద్వారా ఈ ముప్పును ఎదుర్కోవటానికి భారతదేశం ఒక వేదికను సృష్టించిందని డాక్టర్ పాల్ పేర్కొన్నారు.

స్క్రీనింగ్ అనేది ఏదైనా వ్యాధిని విజయవంతంగా నిర్వహించడానికి పునాది కాబట్టి అధిక రక్తపోటు నివారణ, నిర్వహణను వేగవంతం చేయడానికి, రాష్ట్ర బృందాలను అన్ని ఎన్ఓపిలకు ముఖ్యంగా స్క్రీనింగ్ ఎన్ఓపిలకు సరిగ్గా కట్టుబడి ఉండాలని డాక్టర్ వికె పాల్ కోరారు, అయితే కేవలం స్క్రీనింగ్ మాత్రమే సరిపోదని ఆయన పేర్కొన్నారు. గుర్తించడం ఫలితాలకు దారితీయాలి. కాబట్టి వ్యాధి నిర్ధారణ అయిన వారిలో కనీసం 80 శాతం మంది చికిత్సలో ఉండేలా చూడాలని కోరారు. ఈ ప్రయత్నంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం అవసరం అని, ప్రతిష్టాత్మక లక్ష్యాలను సాధించడానికి సమూనాలు ,వివిధ బిల్డింగ్ బ్లాక్ లను రూపొందించడంలో విద్యా -పరిశోధన రంగం సహకారం కూడా కీలకమని స్పష్టం చేశారు.

మంచి ఆహారం తినడం, వ్యాయామం, ఇతర ఆరోగ్య పద్ధతుల ద్వారా జీవనశైలి మార్పులను కలిగి ఉన్న నివారణ దిశగా ఎక్కువ కృషి చేయాలని డాక్టర్ పాల్ నొక్కి చెప్పారు. సమాజ భాగస్వామ్యం ద్వారా ఈ ప్రయత్నాన్ని మరింతగా కనిపించేలా చేయడానికి జన్ ఆందోళన్ ఆవశ్యకతను ఆయన వివరించారు. "ఒకే భూమి, ఒకే ఆరోగ్యం" స్ఫూర్తితో దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం, ఒకరి విజయాలను మరొకరు పంచుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ప్రముఖంగా తెలిపారు.

2025 నాటికి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో ప్రామాణిక సంరక్షణ కింద రక్తపోటు ఉన్న 75 మిలియన్ల మందికి చేరుకోవాలనే భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక లక్ష్యం ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్ సి డి కవర్ అని డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రేయేసస్ అన్నారు.

డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ సింగ్ తన వర్చువల్ ప్రసంగంలో, ప్రతిష్టాత్మక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను ప్రారంభించినందుకు భారత ప్రభుత్వాన్ని అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పట్ల భారతదేశ నిబద్ధతను ఆమె ప్రశంసించారు. 1.5 లక్షలకు పైగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లను నిర్వహించడం ఒక ముఖ్యమైన విజయంగా ఆమె అభినందించారు. ఎన్ సి డి నియంత్రణను వేగవంతం చేయడానికి కొత్త , సమర్థవంతమైన ప్రాంతీయ రోడ్ మ్యాప్ ను రూపొందించాలని ఆగ్నేయాసియా ప్రాంతంలోని దేశాలను ఆమె కోరారు.

ఆర్థిక వ్యవస్థ, సామాజిక శక్తులు, అంటువ్యాధుల మధ్య పరస్పర చర్యను కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ వివరించారు. గత రెండు దశాబ్దాల్లో 7 శాతానికి పైగా ఆర్థిక వృద్ధితో, భారతదేశంలో ప్రజల సగటు ఆయుర్దాయం నేడు 70 శాతానికి గణనీయంగా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. జనాభాలో అధిక భాగం జీవనశైలి మునుపటి కంటే నిశ్చలంగా మారింది. అవగాహన, నివారణ, ఆరోగ్య జాగ్రత్తలు, శ్రేయస్సును సమగ్ర పద్ధతిలో చూసే సామాజిక విధానంలో ఎన్ సి డి ల సమస్యకు పరిష్కారం ఉందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ఎన్ సిడిల భారాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య సమిష్టి ప్రయత్నాలు ,సహకారం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

75/25 చొరవతో పాటు, కమ్యూనిటీకి దగ్గరగా ఆరోగ్య సంరక్షణ సేవలను సాకారం చేయడానికి ప్రారంభించినఎన్ సి డి ల ప్రామాణిక చికిత్స వర్క్ ఫ్లో పై 40,000 మంది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వైద్య అధికారులకు శిక్షణ ఇవ్వడానికి శశక్త్ పోర్టల్ నుప్రారంభించారు. నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్సీ-ఎన్సీడీ) సవరించిన కార్యాచరణ మార్గదర్శకాలను మరింత విస్తృత కవరేజీ లక్ష్యంతో విడుదల చేశారు. దీర్ఘకాలిక అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఓపిడి) ,ఆస్తమా, క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సికెడి) ,నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజెస్ (ఎన్ఎఎఫ్ఎల్ డి), అధిక రక్తపోటు, డయాబెటిస్ తో పాటు ఎన్ టి ఎలివేషన్ ఆఫ్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ (స్టెమి) , నోటి, రొమ్ము , గర్భాశయంతో సహా మూడు సాధారణ క్యాన్సర్లకు ఈ కార్యక్రమం ఇప్పుడు సేవలను అందిస్తోంది.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ విశాల్ చౌహాన్, భారతదేశంలో డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్ ఓఫ్రిన్, జి -20 ప్రతినిధులు, డబ్ల్యూహెచ్ఓ -సీరో దేశాల ప్రతనిధులు, డబ్ల్యూహెచ్ఓ, ఐరాస , ఇతర సంస్థల నుండి రక్తపోటు ,మధుమేహంపై పని చేస్తున్న అంతర్జాతీయ భాగస్వాములు, రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులు, జాతీయ ఎన్ సి డి భాగస్వాములు ఇంకా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమం దిశగా ఒక సమగ్ర విధానం కోసం విభిన్న సంస్థల మధ్య సమన్వయం, కలయికల ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన శ్రీ భూపేంద్ర యాదవ్

న్యూఢిల్లీ, మే18:కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ సంస్థల మధ్య సమన్వయం, కలయిక అవసరాన్ని, ప్రాముఖ్యతను కేంద్ర కార్మిక ఉపాధి, పర్యావరణం, అటవీ పర్యావరణ మార్పు శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ నొక్కి చెప్పారు.

నోయిడాలోని వి.వి. గిరి నేషనల్ లేబర్ ఇనిస్టిట్యూట్‌లో మే 16 ఉ17న నిర్వహించిన రెండు రోజుల కార్యక్రమ ముగింపు సెషన్‌కు ఆయన అధ్యక్షత వహించారు.

క్షేత్ర స్థాయిలోని మంత్రిత్వ శాఖకు చెందిన అన్ని సంస్థల మధ్య సమన్వయం అన్నది దేశంలో కార్మిక సంక్షేమం పట్ల సమగ్ర విధానాన్ని తీసుకురావడంలో తోడ్పడుతుందని శ్రీ యాదవ్ అన్నారు. కేంద్రీకరణ కోసం కార్యాచరణ ప్రణాళికను అభివృద్ధి చేయడం కోసం నిర్వహించిన మేధోమథన సెషన్‌కు కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన ఇఎస్ఐసి, ఇపిఎఫ్ఒ, డిజిఎల్‌డబ్ల్యు, సిఎల్‌సి, డిటిఎన్‌బిడబ్ల్యుఇడి, డిజిఎఫ్ఎఎస్ ఎల్ఐ, వివిజిఎన్ఎల్ఐ, డిజిఎంఎ, ఎల్‌బి, డిజిఇ సంస్థల నుంచి 50మంది మధ్యస్థాయి మేనేజ్‌మెంట్ ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వివరణాత్మక చర్చల అనంతరం, పాలుపంచుకునన వారు ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, మంత్రికి అందచేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారితో సంభాషి?తూ, మంత్రిత్వ శాఖ చొరవను, కార్యాచరణ ప్రణాళికను శ్రీ యాదవ్ ప్రశంసించారు. ఇటువంటి సంభాషణలను, చర్చలను కేవలం కేంద్ర కార్యాలయంలోనే కాక స్థానిక స్థాయిలో కూడా క్రమంతప్పకుండా నిర్వహించవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కార్మిక సంక్షేమం కోసం మంత్రిత్వ శాఖలోని వివిధ స్థాయిల ఏకమై సమగ్ర రీతిలో పని చేస్తాయని, ఇది మొత్తం ప్రభుత్వ విధానం దిశలో ఒక ముందడుగు అవుతుందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా కార్మిక ఉపాధిశాఖ కార్యదర్శి ఆర్తీ అహూజా మాట్లాడుతూ, ఇటువంటి సామాన్య వేదిక అన్నది కార్మికులు, ముఖ్యంగా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులకు చేరువ అయ్యేందుకు, సంక్షేమ పథకాల లబ్ధిని చివరి మైలు వరకు బట్వాడా చేసేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

రాజమండ్రిలో నూతన ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రారంభించిన నికాన్

హైదరాబాద్, మే18:ఇమేజింగ్ టెక్నాలజీలో అగ్రగామి నికాన్ కార్పోరేషన్‌కు 100శాతం అనుబంధ సంస్థ అయిన నికాన్ ఇండియా, తమ నూతన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి వద్ద ప్రారంభించింది. ఇది జైన్ డిజిటల్ షాపీ, స్టేడియం రోడ్, ఇన్నీస్‌పేట వద్ద ఉంది. ఈ ఎక్స్‌పీరియెన్స్ జోన్‌ను నికాన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ ప్రారంభించారు. ఈ ప్రాంతంలోని ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ప్రతిభకు నికాన్ ప్రపంచ శ్రేణి ఉత్పత్తులతో కూడిన నిధిని ఈ ఎక్స్‌పీరియన్స్ జోన్ అందుబాటులోకి తీసుకురానుంది.

ఈ సందర్భంగా సజ్జన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని రాజమండ్రిలో నికాన్ నూతన ఎక్స్‌పీరియన్స్ జోన్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు. వైవిధ్యమైన సంస్కృతి, వారసత్వంకు సుప్రసిద్ధి రాజమండ్రి అన్నారు. భారతదేశ వ్యాప్తంగా తమ కార్యకలాపాలు విస్తరిస్తోన్న వేళ, భారతీయ ఫోటోగ్రఫీ కమ్యూనిటీకి మద్దతు అందించాలనే తమ నిబద్ధతకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ ప్రాంతంలోని ఫోటోగ్రఫీ ఔత్సాహికులకు వినోదాత్మక, అనుసంధానిత అనుభవాలను అందించనుందని ఆశిస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశంలో ఆధునిక మీడియా, యువత కేంద్రీకృత సంస్కృతి స్థిరంగా పెరుగుతుండటంతో సృజనాత్మక వ్యక్తీకరణకు వినూత్న అవకాశం కలుగుతుందన్నారు.

భారతదేశం జీ 20 అధ్యక్ష హోదా సందర్భంగా సముద్రగర్భంలో పవన విద్యుత్ దేశాలు

న్యూఢిల్లీ, మే18:భారతదేశం జీ 20 ప్రెసిడెన్సీలో మూడవ ఎనర్జీ ట్రాన్సిషన్ వర్కింగ్ గ్రూప్ (ఇటిఉ) సమావేశంలో భాగంగా, గ్లోబల్ విండ్ ఎనర్జీ కౌన్సిల్ (ఉచిఇఅ) మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ సహకారంతో భారత ప్రభుత్వం నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఓఔఖీఇ) (ఔఎచిఇ) మే 16, 2023న ముంబైలో "విద్యుత్ శక్తి పరివర్తనను వేగవంతం చేయడానికి సముద్రగర్భం లో పవన విద్యుత్ ను ఉపయోగించడం: భవిష్యత్ మార్గం" అనే ఉన్నత-స్థాయి ఈవెంట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రతినిధులు, ఆర్థిక సంస్థలు మరియు సీనియర్ దేశీయ మరియు అంతర్జాతీయ పరిశ్రమల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ ఈవెంట్ భారతదేశంలో మరియు ప్రపంచ వ్యాప్తంగా సముద్రగర్భం లో పవన విద్యుత్ ను పెంపొందించడానికి తక్షణ ప్రాధాన్యతలు, అనుమతులు మరియు క్లియరెన్స్‌లు, సరఫరా గొలుసు సామర్థ్యం, తక్కువ వడ్డీ రుణాలు, కెపాసిటీ బిల్డింగ్ మరియు వ్యాపార పరిమాణం యొక్క మార్కెట్ ఆకర్షణ లపై చర్చ కు వేదికగా నిలిచింది.

మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఓఔఖీఇ), మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఓఔఖీఇ), మినిస్ట్రీ ఆఫ్ ఇండియా మిస్టర్ భూపిందర్ సింగ్ భల్లా, వాయు కాలుష్యం మరియు వాతావరణ మార్పుల ఉపశమనానికి సముద్రగర్భం లో పవన విద్యుత్ ని ఒక పరిష్కారంగా పేర్కొన్నారు. సముద్రగర్భం లో పవన విద్యుత్ వాల్యూ చైన్ వృద్ధి ద్వారా ఉద్యోగాల సృష్టి అవకాశాలను, గ్రిడ్‌ను సమతుల్యం చేయడంలో దాని పాత్రను ఆయన నొక్కి చెప్పారు. సముద్రగర్భం లో పవన విద్యుత్ ను ఉపయోగించడంలో భారతదేశం యొక్క పురోగతిని ఆయన వివరించారు. భారతదేశం యొక్క జీ 20 ప్రెసిడెన్సీ సముద్రగర్భం లో పవన విద్యుత్ ఉత్పత్తి దేశాలు, వ్యాపారాలు మరియు ఆర్థిక సంస్థలు కలిసి పనిచేయడానికి మరియు జాతీయ, ప్రాంతీయ మరియు ప్రపంచ సముద్రగర్భం లో పవన విద్యుత్ కు మరియు స్వచ్ఛమైన ఇంధన పరివర్తన ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి పరస్పర ప్రయోజనాలకు ఒక అవకాశం అని ఆయన అన్నారు.

శ్రీ అలోక్ కుమార్, ఈ టీ డబ్ల్యు జీ చైర్ మరియు సెక్రటరీ ఆఫ్ పవర్ మినిస్ట్రీ, భారత ప్రభుత్వం, భారతదేశం విద్యుత్ సామర్థ్యం లో ఎప్పటికప్పుడు పెరుగుతున్న సముద్రగర్భం లో పవన విద్యుత్ పాత్రను నొక్కి చెప్పారు. భారతదేశం యొక్క సముద్రగర్భం లో పవన విద్యుత్ సంభావ్యత భవిష్యత్తులో భారతదేశం జోడించగల జల మరియు అణు సామర్థ్యాలతో దాదాపుగా ఎలా సరిపోతుందో ఆయన వివరించారు.

అదనంగా, 2030కి మించి సముద్రగర్భం లో పవన విద్యుత్ హోరిజోన్‌ను కలిగి ఉండటం దేశానికి ఒక అవకాశంగా ఉద్భవిస్తుంది, మిషన్ మోడ్ విధానం దేశం యొక్క శక్తి ఆకాంక్ష లకు బలాన్ని ఇస్తుందని, అది బలమైన విలువ గొలుసు అభివృద్ధికి దారితీస్తుం దని మరియు పరిశ్రమ యొక్క ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని మరింతగా ఆకర్షించవచ్చని సూచించారు.

మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఓఔఖీఇ), మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (ఓఔఖీఇ), మినిస్ట్రీ ఆఫ్ ఇండియా శ్రీ దినేష్ దయానంద్ జగ్‌దేల్, ప్రతిపాదిత వ్యాపార నమూనాలు,టెండర్ రోలింగ్ ప్లాన్, అంతర్జాతీయ సహకారాలు మరియు విస్తృతమైన,దృఢమైన వ్యాపార వాతావరణాన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వం మరియు పరిశ్రమల మధ్య సంబంధాలు సముద్రగర్భం లో పవన విద్యుత్ ఉత్పత్తి లో వివిధ కోణాల్లో దేశం యొక్క పురోగతిని వివరించారు.

శ్రీ సుమంత్ సిన్హా, ప్రభుత్వం మరియు పరిశ్రమల మధ్య జీ డబ్ల్యు ఈ సీ ఇండియా సహకారం మరియు భారతీయ మరియు అంతర్జాతీయ కంపెనీల మధ్య భాగస్వామ్యం, అలాగే పవర్ జనరేటర్లు మరియు ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుల మధ్య భాగస్వామ్యం, చివరకు బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల పాత్ర గురించి వివరించారు. ఆయన దీర్ఘకాలిక పీ పీ ఏ లు మరియు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం కూడా ఒత్తిడి చేశారు. ఆయన సరఫరా గొలుసు సామర్థ్యం,అనుకూలీకరించిన పరికరాలు, నౌకలు, కేబుల్స్ మరియు శిక్షణ పొందిన వ్యక్తుల లభ్యతల అవశ్యకత గురించి నొక్కి చెప్పారు.

శ్రీమతి రెబెక్కా విలియమ్స్, ఆఫ్‌షోర్ విండ్, జీ డబ్ల్యు ఈ సీ గ్లోబల్ హెడ్ మరియు ఇరెడ మాజీ డైరెక్టర్, శ్రీ చింతన్ షాచే నిర్వహించబడే రెండు ఉన్నత స్థాయి ప్యానెల్ చర్చలు ఉన్నాయి. "నెట్ జీరో లక్ష్యాలను చేరుకోవడంలో గ్లోబల్ ఆఫ్‌షోర్ విండ్ సెక్టార్ పాత్ర" అనే పేరుతో జరిగిన సెషన్, గ్లోబల్ ఆఫ్‌షోర్ విండ్ అనుభవం, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులు, సరఫరా గొలుసును ప్రాధాన్యతలు మరియు అభివృద్ధి చెందుతున్న భారతీయ ఆఫ్‌షోర్ విండ్ మార్కెట్ నుండి పరిశ్రమ యొక్క అంచనాలపై చర్చలు జరిపింది.

"ఆఫ్‌షోర్ కోసం ఫైనాన్సింగ్ మరియు కెపాసిటీ బిల్డింగ్" అనే అంశంపై జరిగిన ప్యానెల్ చర్చ, ఆఫ్‌షోర్ విండ్ ఎకోసిస్టమ్ అభివృద్ధి అవసరాన్ని అందించడానికి అందుబాటులో ఉన్న సాధనాల యొక్క సమగ్ర వీక్షణను అందించింది. ఏ డీ బీ, వరల్డ్ బ్యాంక్, కొరియో జనరేషన్, ఏ ఒ ఎన్ , ఎన్ టీ పీ సీ ఆర్ ఈ ఎల్ లిమిటెడ్, ఎన్ ఐ డబ్ల్యు ఈ, రెన్యూ, ఇరెడ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఆఫ్‌షోర్ విండ్ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఐ ఈ ఏ ా2 పవర్ మరియు ఎన్ జీ ఆర్ ఈ తదితర సీనియర్ ప్రతినిధులు ఈ ప్యానెల్‌లలో మాట్లాడారు.

తన ముగింపు వ్యాఖ్యలలో, ఎం ఎన్ ఆర్ ఈ జాయింట్ సెక్రటరీ శ్రీ దినేష్ దయానంద్ జగ్దాలే, కార్యక్రమంలో భాగంగా సుసంపన్నమైన చర్చల సారాంశాన్ని సంగ్రహించారు మరియు ఉత్సాహంగా పాల్గొన్నందుకు విశిష్ట వక్తలు మరియు గౌరవనీయమైన పాల్గొనేవారికి ధన్యవాదాలు తెలిపారు.

సుపరిపాలనకు ఒక సాధనంగా సిటిజన్ సెంట్రిక్ కమ్యూనికేషన్‌పై ఒకరోజుపాటు కొనసాగే చింతన్ శివిర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, మే18:కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ..ప్రజలతో కమ్యూనికేట్ చేయడంలో కొత్త సరిహద్దులను అన్వేషించాలని ఆ ప్రక్రియలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) అధికారులతో పాటు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులకు ఉద్బోధించారు. ఈరోజు న్యూఢిల్లీలో 'సిటిజన్ సెంట్రిక్ కమ్యూనికేషన్ యాజ్ ఎ టూల్ ఫర్ గుడ్ గవర్నెన్స్' అనే అంశంపై ఒక రోజుపాటు జరిగిన 'చింతన్ శివిర్' సదస్సును ప్రారంభించిన సందర్భంగా మంత్రి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నత అధికారులతో కూడిన ప్రేక్షకులను ఉద్దేశించి మీడియా ల్యాండ్‌స్కేప్ వేగంగా మారుతున్నదని మరియు ప్రజలు సమాచారాన్ని వినియోగించే విధానం కూడా మారుతుందని శ్రీ ఠాకూర్ అన్నారు. అందువల్ల 21వ

మేఘాలయలోని తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలోని గ్రామీణ పాఠశాలల్లో మిషన్ లైఫ్ అవగాహన కార్యక్రమాలు, ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహణ

న్యూఢిల్లీ, మే18:ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5) పర్యావరణంపై అవగాహన, చర్య కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను ఒకచోట చేర్చే సందర్భం. ఈ సంవత్సరం, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, 2023 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని మిషన్ లైఫ్‌పై దృష్టి సారించి జరుపుకోవాలని భావిస్తోంది. 2021 యుఎన్ఎఫ్సీసీసీ కాప్ 26లో గ్లాస్గోలో జరిగిన ప్రపంచ నాయకుల సదస్సులో, సుస్థిరమైన జీవనశైలిని అవలంబించడానికి, ప్రపంచవ్యాప్త సాధనను పునరుజ్జీవింపజేయడానికి ఒక స్పష్టమైన పిలుపునిచ్చినప్పుడు, లైఫ్ కాన్సెప్ట్, అంటే, లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అనే భావనను గౌరవనీయ ప్రధాన మంత్రి ప్రవేశపెట్టారు. వేదుకల నేపథ్యంలో దేశవ్యాప్తంగా 'లైఫ్'పై భారీ జనసమీకరణను చేపడుతున్నారు.

నేషనల్ మ్యూజియం ఆఫ్ నేచురల్ హిస్టరీ (ఎన్ఎంఎన్హెచ్)ఎన్ఎంఎన్హెచ్ ఎన్జీడ్పి సహకారంతో ఢిల్లీ నుండి 231 మంది విద్యార్థులలో మిషన్ లైఫ్ భారీ సమీకరణను నిర్వహించింది.

ఆర్ఎంఎన్హెచ్, వైనూర్ 70 మంది కళాశాల విద్యార్థులు/సాధారణ సందర్శకుల కోసం మిషన్ లైఫ్ (పర్యావరణానికి జీవనశైలి)లో భాగంగా ''పర్యావరణ కార్యకలాపాలపై నాటకాలు, పాటలు" కార్యక్రమాన్ని నిన్న నిర్వహించింది. ప్రకృతి పాటల స్క్రీనింగ్ ద్వారా పర్యావరణ అవగాహన కలిపిస్తూ, మిషన్ లైఫ్ మాస్ మొబిలైజేషన్‌లో భాగంగా ప్రొప్లానెట్ కార్యకలాపాలను అనుసరించమని ప్రోత్సహిస్తోంది.

జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, కానింగ్, సుందర్‌బన్, పశ్చిమ బెంగాల్ వారు క్యానింగ్‌లో 50 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, దీనిలో విద్యార్థులు మిషన్ లైఫ్‌పై ప్రతిజ్ఞ చేశారు.

జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, సుందర్‌బన్ రీజినల్ సెంటర్, క్యానింగ్, పశ్చిమ బెంగాల్ ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. కౌమారదశలో ఉన్న అబ్బాయిలు, బాలికలకు నీటి సంరక్షణ, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి హరిత చర్చలు, అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక క్లబ్, భాంధుమహల్ క్లబ్ టూల్ పార్ట్ నుండి మొత్తం 40 మంది పాల్గొన్నారు.

సుస్థిర తీరప్రాంత నిర్వహణ జాతీయ కేంద్రం (ఎన్సిఎస్ఎం)

పుదుచ్చేరి మునిసిపాలిటీ, సామాజిక సంస్థలు, వాలంటీర్స్ ఫెడరేషన్ (ఎన్జిఓ) సహకారంతో మిషన్ లైఫ్, ఎన్సిఎస్ఎం థీమ్‌లను పరిష్కరించేందుకు, పుదుచ్చేరిలోని వారసత్వ ప్రదేశం, 1826లో ఏర్పాటు చేసిన బొటానికల్ పుదుచ్చేరి గార్డెన్ లో క్లీన్-అప్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఉద్యానవనం ఉష్ణమండల పొడి సతత హరిత అడవులు, కోరమాండల్ తీరాలలోని అంతరించిపోతున్న, హాని కలిగించే, స్థానిక జాతులకు ఆతిథ్యం ఇస్తుంది. లైఫ్ థీమ్‌పై, ఎన్సిఎస్ఎం శాస్త్రవేత్తలు బొటానికల్ గార్డెన్ చుట్టూ ప్రకృతి నడకను నిర్వహించారు మరియు 15 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను, ఎక్కువగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను 100 కిలోల ఆర్గానిక్ చెత్తను, ఎక్కువగా మొక్కల చెత్తను సేకరించి బొటానికల్ గార్డెన్‌లోని కంపోస్ట్ పిట్‌లో పారవేసారు. అవగాహన కోసం, శాస్త్రవేత్తలు సాంప్రదాయ జ్ఞాన ప్రాముఖ్యత, చారిత్రక వృక్షజాలం, వారసత్వ చెట్లను సంరక్షించడం, పట్టణ పచ్చదనం, శక్తి నీటి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం దీనిలో భాగం. అలాగే మిషన్‌లో భాగంగా జీవనశైలి స్థిరమైన అంశాన్ని అనుసరించడం వంటి వాటిపై 300 మంది సందర్శకులు, ఉద్యానవన అధికారులకు శిక్షణ ఇచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను తగ్గించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లకు పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాల వాడకం, బాధ్యతాయుతమైన పర్యాటకం, మూలం వద్ద వ్యర్థాలను వేరు చేయడం మరియు జీవవైవిధ్య పరిరక్షణపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులు బొటానికల్ గార్డెన్ సందర్శకులకు వారి పర్యావరణం, ఆవాసాలు ప్రకృతికి అనుగుణంగా జీవించాల్సిన అవసరం గురించి సమగ్రంగా అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, పాల్గొనేవారు చెత్తను వేయకుండా ప్లాస్టిక్ కాలుష్యం వివత్తుకు వ్యతిరేకంగా లైఫ్ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీచ్‌లో ఫ్లకార్డులు, కరపత్రాలు ప్రదర్శించారు. ఎన్సిఎస్ఎం శాస్త్రవేత్తలు మిషన్ లైఫ్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ ఎన్విరాన్‌మెంట్ (ఎన్ఐహెచ్ఈ) సిక్కిం ప్రాంతీయ కేంద్రం నిన్న సిక్కింలోని గ్యాంగ్‌టక్‌లోని పాంగ్‌తాంగ్‌లో "మిషన్ లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ (లైఫ్)" అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రచారం లక్ష్యం తి) మిషన్ లైఫ్‌పై పాల్గొనేవారికి అవగాహన కల్పించడం, తితి) యువ మనస్సులను లైఫ్ థీమ్‌లతో సమకాలీకరించడం, తితితి) పర్యావరణ అనుకూల అలవాట్లపై జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం. సుస్థిర ఆహార వ్యవస్థ కోసం వర్మీ కంపోస్టింగ్, ఔషధ మొక్కల పెంపకం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మొత్తం 40 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలు పాల్గొని లైఫ్ ప్రతిజ్ఞ చేశారు.

మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి అందించడంలో సిబ్బంది సమిష్టి కృషి

మెదక్, మే18: (నేటినిజం ప్రతినిధి):బ్యాంకర్ల సహకారం, అధికారులు, సెర్ప్ సిబ్బంది సమిష్టి కృషివల్ల మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి అందించడంలో జిల్లా గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయిలో మొదటి నాలుగు స్థానాలలో ఉన్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రస్తుత సంవత్సరంలో (2023-24) బ్యాంక్ లింకేజి క్రింద 8,149 స్వయం సహాయక సంఘాలకు 491 కోట్ల 81 లక్షల ఆర్థిక సహాయం అందించుటకు ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించిందని అందుకు గతంలో మాదిరే లక్ష్యాన్ని అధిగమించుటలో పూర్తి సహకారం అందించవలసినదిగా కలెక్టర్ కోరారు. గురువారం ప్రజావాణి హాల్ లో జిల్లా గ్రామీణాభివుద్ది సంస్థ ఆధర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి కి సంబంధించి రూపొందించిన వార్షిక ప్రణాళికను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డి.ఆర్.డి.ఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ అధికారి ఫిలిప్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 11,339 సంఘాలకు 584 కోట్ల 80 లక్షల బ్యాంక్ లింకేజి ఇవ్వాలని లక్ష్యం కాగా 587 కోట్ల 80 లక్షలు అందించామన్నారు. ఆర్థిక సంవత్సరం చివరలో ప్రభుత్వం లక్ష్యాన్ని మరో వంద కోట్లకు పెంచినందున లక్ష్యాన్ని అధిగమించుటకు మార్చి నెలాఖరువరకు శ్రమించవలసి వచ్చిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా మధ్యలో లక్ష్యాన్ని పెంచే అవకాశాలుంటాయని, కాబట్టి గత సంవత్సరం లక్ష్యాన్నే నిర్దేశించుకొని వచ్చే ఫిబ్రవరి నాటికి లక్ష్యం అధిగమించేలా చక్కటి కార్యాచరణతో ముందుకెళ్లాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రధానంగా ఏ.పి .జి.వి.బి., డిసిసిబి, ఎస్.బి.ఐ. బ్యాంకులకు విస్తారమైన బ్రాంచ్ ల దృష్ట్యా లక్ష్యాలు కూడా అధికంగా ఉంటాయని, కాబట్టి ఆయా బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు బ్రాంచ్ మేనేజర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి బ్రాంచి వారీగా, మండల వారీగా ఇచ్చిన లక్ష్యాలను తెలిపి సాధించేలా నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అన్నారు. గత సంవత్సరం లో ఆశాజనకంగా లేని కొన్ని బ్యాంకుల ప్రగతిని సమీక్షిస్తూ ఇప్పటి నుండే ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యానికనుగుణంగా పనిచేయాలని హితవు చెప్పారు. మహిళలు సకాలంలో రుణాలు తీరుస్తున్నారని, రికవరీ బాగున్నదని, కాబట్టి నిర్దేశించే లక్ష్యాన్ని మించి రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతానికి చేయూత నివ్వవలసినదిగా బ్యాంకర్లకు సూచించారు. గ్రామీణ మహిళా ఔత్సాహిక పారిశ్రామికా వేత్తలను ప్రోత్సహించాలని, ప్రాధాన్యత రంగాలపై దృష్టిపెట్టాలని సూచించారు. ఈసారి మహిళా సంఘ గ్రూపులకు 20 లక్షల వరకు బ్యాంకు లింకేజి ఇవ్వాలని కోరారు. అనంతరం మంచి ప్రతిభకనబరచిన ఎపిజివిబి, ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంకు, డిసిసిబి, యూకో బ్యాంక్, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్ అధికారులను, ఏ.పి. ఏం. ను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు పిడి. భీమయ్య, వివిధ బ్యాంకుల కంట్రోలింగ్ అధికారులు, బ్రాంచ్ మేనేజర్లు, డిపిఎం లు , ఎపిఎం లు తదితరులు పాల్గొన్నారు.

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎండల తీవ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి- జిల్లా కలెక్టర్ శరత్.



సంగారెడ్డి, మే 18(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో ఉష్ణోగ్రతల తీవ్రత రోజు రోజుకు అధికంగా నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ బుధవారం నాడు ఒక ప్రకటనలో సూచించారు.

రోజు రోజుకి ఉష్ణోగ్రతలు పెరుగుతూ, వడగాలులు వీస్తున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

అధిక జన సంచారం ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అంగన్వాడి కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని ఆయా అధికారులకు సూచించారు.

ఎండ తీవ్రత వల్ల ఏ విధమైన ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల దాహార్తి తీర్చేలా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. హరితహారం లో నాటిన మొక్కల సంరక్షణకు క్రమం తప్పకుండా నీరు పోయాలన్నారు.

ముఖ్యంగా ఎండల ప్రభావంతో కలిగే నష్టాలు,ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా శాఖల అధికారులు ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అత్యవసరమై బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు, చేతిరుమాలు, టవల్ వినియోగించాలని, బయటి పదార్థాలు తినరాదని ఎక్కువగా నీటిని త్రాగాలని, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్లు, మజ్జిగ లాంటివి తీసుకోవాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సకాలంలో చికిత్స పొందాలని, నిర్లక్ష్యం పనికిరాదని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు ఎండలో బయట తిరగవద్దని, వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుని వడ దెబ్బకు గురికాకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రజలు వీలైనంత వరకు పగటి పూట ఇంటి వద్దనే గడపాలని, అత్యవసర పనులకు మాత్రమే బయటకు రావాలని కలెక్టర్ కోరారు.

జిల్లాలో ఎండల తీవ్రతకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ ప్రజలను జాగరూకులను చేయాలని కలెక్టర్ సూచించారు.

కంటి వెలుగు కార్యక్రమం మన ఇంటికే వెలుగు లాంటిది

మెదక్, మే18: (నేటినిజం ప్రతినిధి):కంటి వెలుగు కార్యక్రమం మన ఇంటికే వెలుగు లాంటిదని, కంటి చూపు పట్ల అశ్రద్ధ చేయకుండా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లాలో 79 రోజుల నుండి నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తున్నదని, ఇదే స్ఫూర్తితో జూన్ 15 వరకు కొనసాగు కంటి వెలుగు శిబిరాలను అత్యంత మెరుగ్గా, ఫలవంతంగా నిర్వహిస్తూ గ్రామాలలో 18 ఏళ్ళు పైబడిన అందరు కంటి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం నర్సాపూర్ మండలం చిన్నచింతకుంట లో కంటి వెలుగు శిబిరాన్ని, నర్సరీని, సేగ్రిగేషన్ షెడ్, వైకుంఠధామలను, నర్సాపూర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, పెద్ద చింత కుంట లో రైస్ మిల్లును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత జనవరి 19 నుండి నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల పట్ల ప్రజలకు అవగాహన ఉండడంవల్ల స్వచ్ఛందంగా శిబిరాలకు తరలివస్తు నేత్ర పరీక్షలు చేసుకుంటున్నారని, శిబిరాలలో మెబిలిజెషన్ కూడా బాగున్నదని అన్నారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, రికార్డులను, కంటి అద్దాలు, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ రీడింగ్ అద్దాలు స్టాక్ లో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 415 జిపిలు, 73 వార్డులలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించి 4,17,365 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 44,308 మందికి రీడింగ్ అద్దాలు, 34,093 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు అందజేశామని, మరో 11,707 మందికి త్వరలో అందజేయనున్నామని అన్నారు. కాగా ఇప్పటి వరకు నేత్ర పరీక్షలుచేసుకున్నవారిలో 3,27,240 మందికి ఎటువంటి సమస్యలు లేవని నిర్ధారించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం వైకుంఠ ధామాన్ని పరిశీలించి బోర్ పంపు సెట్ కు వెంటనే విద్యుత్ సౌకర్యం కలిగించి వాడుకలోకి తేవాలని సూచించారు. డంప్ యార్డ్ ను పరిశీలించి తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు పొడిచెత్తను ఎరువుగా విక్రయించి గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యమే పరమావధిగా వర్షాకాలానికి ముందే గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టుటకు ప్రభుత్వం ఈ నెల 17 నుండి వారం రోజుల చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అవసరమైతే లేబర్ ను ఎంగేజ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా సైడ్ డ్రెస్స్ క్లినింగ్ పనులను పరిశీలించారు. ఆ తరువాత నర్సరీని పరిశీలించి అవెన్యూ ప్లాంటేషన్ కు టేకోమా, కానుగ వంటి పెద్ద మొక్కలు లేకపోవడాన్ని గమనించి పక్క నర్సరీల నుండి అనువైన మొక్కలు సేకరించి తరలించుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇంటింటికి ఆరు రకాల మొక్కల పంపిణీకి పెంచుతున్న వండ్లు, పూల మొక్కలను పరిశీలించారు. అనంతరం నర్సాపూర్ లో నిర్మిస్తున్న డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి పనులు వేగవంతం చేసి సెప్టెంబర్ నాటికి 224 ఇండ్లు పూర్తి చేసి, మౌలిక సౌకర్యాలు కల్పించాలని పంచాయత్ రాజ్ ఈ ఈ కి సూచించారు. ఆ తరువాత చిన్న చింతకుంట లోని మహాలక్ష్మి రైస్ మిల్ ను సందర్శించి పెండింగ్ ఉన్న సి.యం .ఆర్. రైస్ ను రోజు 170 మెట్రిక్ టన్నుల చొప్పున ఈ నెలాఖరు వరకు ఎఫ్.సి.ఐ. కి తరలించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చందు నాయక్, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, డిపిఓ సాయిబాబ, పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ విజయనిర్మల, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, తహశీల్దార్, ఎం .పి .డి.ఓ. సర్పంచ్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కట్నం తీసుకుంటే డిగ్రీ రద్దు!

-కట్నం తీసుకోబోమని హామీపత్రం ఇస్తేనే కేరళలో విద్యార్థులకు వర్సిటీల్లో అడ్మిషన్

- కేరళ తరహాలో తెలంగాణలో నూతన విదానం విధానం

- విధి విధానాలపై రాష్ట్ర మహిళా కమిషన్‌లో కసరత్తు

హైదరాబాద్, మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్); 'నేను వరకట్నం తీసుకోను.. ఇవ్వను.. ప్రోత్సహించను..' ఇది కేరళలో విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ సమయంలో ప్రతి విద్యార్థి ఇవ్వాల్సిన హామీ. ఈ మేరకు స్వీయ అంగీకార పత్రంపై విద్యార్థులు సంతకం చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు తల్లిదండ్రుల సంతకం కూడా తీసుకున్న తర్వాతే విద్యార్థులకు యూనివర్సిటీల్లో, కళాశాలల్లో ప్రవేశం లభిస్తుంది. భవిష్యత్తులో వారు వరకట్నం అడిగినా, తీసుకున్నా పోలీసులతో పాటు యూనివర్సిటీకి కూడా ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై వర్సిటీ వాస్తవాలు తెలుసుకుని, ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తుల డిగ్రీని శాశ్వతంగా రద్దు చేస్తుంది. కేరళ విశ్వవిద్యాలయాలకు కులపతిగా వ్యవహరిస్తున్న గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ రెండేళ్ల క్రితం ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. కేరళలో తీవ్ర చర్చనీయాంశమైన ఈ విధానాన్ని మన రాష్ట్రంలో నూ అమలు చేసే దిశగా కసరత్తు సాగుతోంది. వరకట్న వేధింపుల కేసులు దేశంలో ప్రతి ఏటా పెరుగుతున్నాయని కేంద్ర గణాంక శాఖ విడుదల చేసిన 'వుమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా-2022' సర్వే వెల్లడించింది. దేశవ్యాప్తంగా గృహహింస కేసులు పెరుగుతుండగా ఈ జాబితాలో 50.4 శాతంతో తెలంగాణ రెండో స్థానంలో ఉండడం గమనార్హం. 75 శాతంతో అసోం మొదటి, 48.9 శాతంతో ఢిల్లీ మూడో స్థానంలో ఉన్నాయి. గృహహింసలో అత్యధిక కేసులు వరకట్న వేధింపులకు సంబంధించినవే ఉంటున్నాయి. దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన కేంద్రం... ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరింది. ముఖ్యంగా వరకట్నం, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ఈ నేపథ్యంలో వరకట్నానికి వ్యతిరేకంగా కేరళ అనుసరిస్తున్న విధానంపై హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో సీనియర్ ఫ్యాకల్టీగా ఉన్న శ్రీనివాస్ మాధవ్ అధ్యయనం చేశారు. అక్కడ రెండేళ్ల క్రితం ఈ విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి వరకట్నంపై విద్యార్థులు, తల్లిదండ్రుల ఆలోచనలో గణనీయమైన మార్పు వచ్చిందని ఆయన గుర్తించారు. ఇలాంటి విధానం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో కూడా అమలు చేసే విషయాన్ని పరిశీలించాలని రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రతిపాదన పంపారు. దీనిపై కమిషన్ సానుకూలంగా స్పందించింది. కేరళ ప్రభుత్వ నిర్ణయాలను పరిశీలించి, విధి విధానాలపై కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. త్వరలో ఉన్నత విద్యామండలి, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై నిర్ణయం ప్రకటించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

ఊరెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త : సీపీ రంగనాథ్

అమరావతి, మే18:వేసవి సెలవుల్లో ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త అని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ హెచ్చరించారు. ఊరికి వెళ్తున్నప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల అవగాహన కల్పిస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం రూపొందించిన కరపత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో గురువారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చోరీల నివారణకు ప్రజలకు పలు సూచనలు చేసారు.

-ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును భద్రపర్చుకోవాలని.

-బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలి.

-ఎక్కువ రోజులు విహార యాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని సూచించాలి. పనిమనిషి ఉంటే రోజు ఇంటి ముందు శుభ్రం చేయమనాలి.

-విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదు.

-ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి.

-ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చు.

-ఎట్టి పరిస్థితుల్లో బయట గేటు తాళం వేయకూడదు, లోపలి నుండి బేడం పెట్టాలి.

-ఇంటిలోపల, బయల లైటు వేసి ఉంచాలి.

-అపార్ట్ మెంట్ లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలి.

-సంబంధిత పోలీస్ స్టేషన్, ఏరియా కానిస్టేబుల్ సెల్ నంబర్లు దగ్గర వుంచుకోవాలి.

ప్రజలు పోలీసులు సమన్వయం కలిసి పనిచేస్తే చోరీలను నియంత్రించుకోగలము. ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి. ఎవరైన కాలనీలోని, ఆపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక లేక డయల్ 100, వరంగల్ పోలీస్ కమిషనరేట్ వాట్సప్ నంబర్ 8712685294. క్రైమ్ డిసిపి నంబర్ 8712685103, క్రైమ్ ఏసిపి నంబర్ 8712685135, సిసిఎస్ ఇన్ స్పెక్టర్ 8712685136. సమాచారం అందించగలరని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమములో క్రైం డిసిపి మురళీధర్, ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, క్రైం ఏసిపి డేవిడ్ రాజు.. కాజీపేట ఏసిపి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి తిరుమల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

బిసి సమస్యలపై నిష్పక్షపాతంగా పరిశీలించి తగు చర్యలు తెసుకోండి

-ముఖ్యమంత్రి కే.చంద్ర శేకర్ రావు కు ఆర్. కృష్ణయ్య లేఖ

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఈ క్రింది సమస్యలు మీ దృష్టికి తీసుకువస్తుంది. వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకొని తగు ఆదేశాలు జారీ చేయాలని జాతీయ బీసీసంక్షేమసంఘం అధ్యక్షులు ?రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి కే.చంద్ర శేకర్ రావు కు లేఖ రాసారు. ఇటీవల తమరు పని ఒత్తిడి వల్ల బీసీలకు జరుగుతున్న అన్యాయం మీరు దృష్టిలో ఉందో లేదో తెలియడం లేదు. ఈ బీసీ వ్యతిరేక చర్యల వలన బీసీలకు అన్యాయం జరుగుతుంది. వీటిని నిష్పక్షపాతంగా పరిశీలించి తగు చర్యలు తీసుకొని బిసి అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు బీసీల సమస్యలపై ఉన్నత స్థాయి సమావేశం జరిపి పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు.బీసీ కార్పొరేషన్ ద్వారా గత 9 సంవత్సరాలుగా బి.సి.లకు రుణాలు ఇవ్వడం లేదు. ఇంత అన్యాయం గతంలో ఎప్పుడూ జరుగలేదు. 2017 ఎన్నికల ముందు రుణాలు ఇస్తామని 5 లక్షల 77 వేల దరఖాస్తులు తీసుకున్నారు. కానీ రుణాలు ఇవ్వలేదు. గతంలో 2014కు ముందు ప్రతి నెల, ప్రతిరోజు రుణాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఇవ్వడం లేదు.ఇప్పుడు కూడా ూఅ కార్పొరేషన్ -ూ కార్పొరేషన్ - మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇస్తున్నారు కానీ బీసీ కార్పొరేషన్ ఇవ్వడం లేదంటే ఇది బీసీ వ్యతిరేక చర్య కదా! అని కృష్ణయ్య ప్రశ్నించారు.

బీసీల మద్దతుతో తెలంగాణలో అధికారంలోకి బీజేపీ

-బీసీలకు పెద్ద పీట వేసిన మహానుభావుడు ఎన్టీఆర్

- బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీజేపీ బీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబీసీ సమ్మేళనం గురువారం ప్రారంభమైంది. నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో జరుగుతున్న ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ బూర నర్సయ్య గౌడ్, కూన శ్రీశైలం గౌడ్, నందీశ్వర్, ఆలే భాస్కర్ తదితరులు హాజరయ్యారు. బీజేపీ ఓబీసీ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో ఓబీసీలు, బీజేపీ క్యాడర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తపేట నుండి నాగోల్ వరకు బండి సంజయ్, లక్ష్మణ్ తదితరులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ ఓబీసీ సమ్మేళనం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మణ్

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల, మే18: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేటలో జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను గురువారం గ్రామ సర్పంచ్ జంక విజయ శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల దేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.సూపర్వైజర్ నిర్మల దేవి మాట్లాడుతూ కిషోర బాలికలు సెలవులను వృధా చేయకుండా శిక్షణ కేంద్రంలో మంచి ప్రావీణ్యాన్ని పొంది, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో లింగంపల్లి, బొల్లారం హనుమాజీపేట, మల్లారం గ్రామం నుండి వచ్చిన కిషోర్ బాలికలు, అంగన్వాడీ టీచర్స్ వాణిశ్రీ, భారతి, అమృత, లక్ష్మీనర్సవ్వ, మునిగాల రేణుక పాల్గొన్నారు.

మహిళలు విద్యార్థినుల రక్షణ, భద్రతలో షీటీంలు కీలకపాత్ర పోషిస్తున్నాయి

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు

కరీంనగర్, మే18: (నేటినిజం ప్రతినిధి): మహిళలు విద్యార్థినుల రక్షణ భద్రత విషయంలో షీటీంలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు అన్నారు మహిళలు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీస్ శాఖలోని షీటీంల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.కరీంనగర్ కమిషనరేట్ లోని షీటీంలో పనిచేస్తున్న వివిధ స్థాయిలకు చెందిన పోలీసులకు పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు నగదు రివార్డులను అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ కమిషనరేట్ లోని షీటీం పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. విద్యార్థినులు, మహిళలు ఏ ఆపద వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా షీటీం వాట్సాప్ నెంబర్ 87126 70759 కు టెక్ట్ ద్వారా లేదా ఫోన్ ద్వారా సమాచారం అందించినా సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెంబర్ ను విద్యార్థినులు, మహిళలు భద్రంగా దాచుకోవాలన్నారు. నాలుగు గోడల మధ్య ఎదుర్కొనే వివిధ రకాల వేధింపులు లేదా అల్లరిమూకల ఆగడాలపై సమాచారంఅందించాలన్నారు. మహిళలు విద్యార్థినుల పేర్లను గోప్యంగా ఉంచుతూ వారి సమస్యలను పరిష్కరించడంజరుగుతుందని తెలిపారు. మహిళల రక్షణ, భద్రతలను కల్పించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. షీటీంలకు చెందిన పోలీసులు మఫ్టీలో సంచరిస్తూ కంటికి కనిపించని అత్యాధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తూ పోకిరీల ఆగడాలను వీడియో, ఫోటోల రూపంలో నిక్షిప్తం చేస్తున్నారని, ఈ ఆధారాలు న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా ప్రవేశపెట్టి పోకిరీలకు శిక్షలు విధించడేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగదు రివార్డులు అందుకున్న వారిలో ఎస్ఐ శ్రీనివాసరావు, ఏఎస్ఐ టి విజయమణి, హెడ్ కానిస్టేబుల్ పరుశరాం, కానిస్టేబుళ్ళు ఏ స్వప్న, యం పుష్పలత, యం కవిత, పి స్నేహ, ఏ సుజాత, కళ్యాణి, ఆర్ శ్రావణి,బి శ్రీలేఖ, యండి ఆరిఫ్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ఎస్ శ్రీనివాస్ (శాంతిభద్రతలు), ఏసిపిలు బి విజయకుమార్, సిప్రతాప్ మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూన్ మ్యాన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలో 5 పికో ఉపగ్రహాలను ప్రయోగించిన బిట్స్ పిలానీ దుబాయ్ క్యాంపస్

హైదరాబాద్, మే18: మూన్ మ్యాన్ ఆఫ్ ఇండియా , పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉపగ్రహ కేంద్రం మాజీ డైరెక్టర్ డాక్టర్ మైల్‌స్వామి అన్నాదురై నాయకత్వం మరియు మార్గదర్శకత్వంలో UAE చెందిన Edutech4Space సహకారంతో UAE యొక్క ప్రముఖ సాంకేతిక మరియు ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయాలలో ఒకటి గా కీర్తించబడుతున్న BITS పిలానీ దుబాయ్ క్యాంపస్ (BPDC), ఇటీవల దుబాయ్‌లోని సనద్ అకాడమీలో డ్రోన్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (DSLV)ని ఉపయోగించి 5 పికో ఉపగ్రహాలను ప్రయోగించింది మరియు పరీక్షించింది. ఈ ప్రయత్నం ప్రాజెక్ట్ MAHASAT వైపు ఒక ముఖ్యమైన ముందడుగు గా నిలిచింది.

ఈ ఉపగ్రహ ప్రయోగ కార్యక్ర మంలో యుఎఇ నుండి ప్రముఖులు పాల్గొన్నారు. వీరిలో ముఖ్య అతిథి, దుబాయ్ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ ఈసా అల్ బస్తాకి, బిపిడిసి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసన్ మడపుసి, అధ్యాపకులు మరియు బిపిడిసి విద్యార్థులు ఉన్నారు.

ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, బయోటెక్నాలజీ మొదలైన విభిన్న స్ట్రీమ్‌లలో చదువుతున్న BPDC నుండి 30 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల బృందం కలిసి ప్రాజెక్ట్ MAHASAT ప్రకటించిన 6 వారాలలో పికో ఉపగ్రహాలను ప్రయోగించగలిగారు.ప్రాజెక్ట్ MAHASAT పర్యవేక్షిస్తూ , BPDC విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తున్న డాక్టర్ అన్నాదురై మాట్లాడుతూ, "అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం విస్తృతం కావడంతో , శిక్షణ పొందిన మానవశక్తి లభ్యత కీలకం కానుంది.

త్వరలోనే బీసీ పాలసీ ప్రకటిస్తాం

-బీఆర్ఎస్ పార్టీ బ్రతికింది కాంగ్రెస్ పార్టీ వల్లనే

-కాంగ్రెస్ పార్టీకి తాను నాయకుడ్ని కాదు, సోనియా, ఖర్గేలే

-తన వల్ల ఇబ్బంది అనుకుంటే... ఒక మెట్టు కాదు పది మెట్లు దిగుతా

-కేసీఆర్ వ్యతిరేక పునరేకీకరణ చేయాలనుకునే వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలి

-వివేక్, ఈటల, కొండా లాంటి వాళ్ళు క్షణికావేశంలో బీజేపీలో చేరారు

-కర్ణాటకలో చక్రం తిప్పాలని చూసిన కేసీఆర్ నడుములు విరగొట్టారు

-టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మే 18 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వివేక్ , ఈటల , విశ్వేశ్వర రెడ్డి , లాంటి వాళ్ళు కాంగ్రెస్ ,లోకి రావాలని ఆహ్వానిస్తున్నమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ వివేక్, ఈటల, కొండా లాంటి వాళ్ళు క్షణికావేశంలో బీజేపీలో చేరారని, బీజేపీ సిద్ధాంతంతో సంబంధంలేనివాళ్ళు కొందరు బీజేపీని నమ్మి ఆ పార్టీలో చేరారన్నారు. సీఎం కేసీఆర్ వ్యతిరేక పునరేకీకరణ చేయాలనుకునే వాళ్ళు కాంగ్రెస్‌లోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తాను నాయకుడ్ని కాదని, సోనియా, ఖర్గేలే నాయకులన్నారు. తన వల్ల ఇబ్బంది అవుతుంది అనుకుంటే... ఒక మెట్టు కాదు పది మెట్లు దిగడానికి తాను సిద్ధమన్నారు.కర్ణాటక ఫలితాలపై బండి సంజయ్, కేసీఆర్ ఒకేలాగా మాట్లాడుతున్నారని, బండి సంజయ్ మాటలను సీఎం సమర్ధించినట్టే ఈరోజు కర్ణాటక, రేపు తెలంగాణ, తర్వాత దేశమంతా కాంగ్రెస్ వస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బ్రతికింది కాంగ్రెస్ పార్టీ వల్లేనన్నారు. సీఎం కేసీఆర్‌కు ఓటమి అర్థమై తప్పించుకోవడానికి ఎమ్మెల్యేలపై నెపం వేస్తున్నారని విమర్శించారు. ప్రజా సొమ్ముతో వేరే రాష్ట్రాల్లో ప్రకటనలు ఇస్తారా? అని ప్రశ్నించారు. త్వరలోనే బీసీ పాలసీ ప్రకటిస్తామన్నారు.

బీసీ గర్జన నిర్వహించాలని పార్టీ ఆదేశించిందని, బీసీలకు వ్యతిరేకంగా బీజేపీ కమండల ఉద్యమం చేసిందన్నారు. మోదీని ప్రధాని చేస్తే బీసీల కడుపు నిండదన్నారు. పదవి పోయే ముందు బీజేపీకి బీసీలు గుర్తుకొస్తున్నారా? అని ప్రశ్నించారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. మోదీని ఓడించడానికి కాంగ్రెస్ నాయకత్వం అవసరమని దేశంలోని అన్ని పార్టీలు అనుకుంటున్నాయన్నారు.

కర్ణాటకలో చక్రం తిప్పాలని చూసిన కేసీఆర్ నడుములు విరగొట్టారని, కేసీఆర్, మోదీ వేరు వేరు కాదని రేవంత్ అన్నారు. జేడీఎస్‌ను గెలిపించాలని కేసీఆర్ ప్రయత్నించారని, కర్ణాటకలో బీజేపీ చేసిందే తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తోందన్నారు. కర్ణాటక ఫలితాలను దేశవ్యాప్తంగా చర్చిస్తున్నారని, ఇక మోదీ బ్రాండ్‌కు కాలం చెల్లిందన్నారు. మోదీ విధానాలకు వ్యతిరేకంగా కర్ణాటక ప్రజలు నిలబడ్డారని కొనియాడారు. కర్ణాటక ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెట్టిందని, మోదీ కుట్రలను కర్ణాటక ప్రజలు తిప్పికొట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష సంబంధం లేనివాళ్ళు కూడా కర్ణాటక ప్రజలను అభినందించారని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించాలి

-వివోఏ ల సంఘం (సిఐటియు అనుబంధం) జిల్లా కన్వీనర్ చింత మౌనిక.

-తొర్రూరు డివిజన్ వివోఏ ల ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి.



వరంగల్ బాబాబాద్, మే18:(నేటినిజం ప్రతినిధి): ఐకెపి వివోఏ లకు కనీస వేతన చట్టం అమలు చేసి జీతాలు చెల్లించాలని.. ఉద్యోగ భద్రత కల్పించాలని.. వివో ఎలా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వివోఏ ల సంఘం (సిఐటియు అనుబంధం) జిల్లా కన్వీనర్ చింత మౌనిక, వివోఏ ల సంఘం జిల్లా నాయకులు చిల్ల నిరంజన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇసంపెల్లి సైదులు, జమ్ముల శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. గురువారం తొర్రూరు డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ఐకెపి వివోఏ ల సమస్యలను పరిష్కరించాలని డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నెల్లికుదురు నరసింహుల పేట దంతాలపల్లి మండలాల వివోఏలు ర్యాలీగా వెళ్లి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. వివో ఏ లకు సంఘీభావం తెలపడానికి ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ తో కలిసి చింత మౌనిక, చిల్ల నిరంజన్, ఇసంపల్లి సైదులు, జమ్ముల శ్రీనివాస్, లు మాట్లాడుతూ ఐకెపి వివోఏ లు గత 32 రోజుల నుండి మండుటెండల్లో 9 డిమాండ్లతో నిరవధిక సమ్మె నిర్వహిస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి చెవు మీద పేను పారినట్లు కూడా లేదా..? అని ప్రశ్నించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని 32 రోజుల నుండి సమ్మె చేస్తున్న మంత్రి గాని ఎమ్మెల్యే గాని స్పందించడం లేదని మహిళాబివృద్ధి తెలంగాణలో చాలా గొప్పగా ఉందని చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం మహిళల సమస్యలు పరిష్కరించడంలో మహిళా సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందుతుందని విమర్శించారు. వివోఏల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి నీ వీడి చర్చలకు పిలిచి సమ్మెను విరమింప చేయాలని అలా స్పందించని పక్షంలో అన్ని ప్రజా? సంఘాలను కార్మిక సంఘాలను అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడానికి కార్యాచరణ సిద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తొర్రూరు పరిధిలో ఉన్న ఐదు మండలాల వివోఏలు తమ సమస్యలపై అందరూ సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని... పెద్దవందర తొర్రూరు మండలాల వివో లు కూడా కలిసి పనిచేయాలని అన్నారు. పెద్దవంగర తొర్రూరు మండలాల వివోఏలకు కూడా జరిపే కార్యక్రమ వివరాలు తెలియజేస్తున్నామని అయినా కూడా పెద్దవంగర తొర్రూరు మండలాల వివోఏలు ఏ కార్యక్రమంలో పాల్గొనడం లేదని... పెద్ద వంగర తొర్రూరు మండలాల వివోఏలు ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా ఎవరి బెదిరింపులకు భయపడకుండా మన హక్కులను మనం సాధించుకోవడానికి సంఘటితంగా ముందుకు రావాలని వివో ఏల సంఘం జిల్లా కన్వీనర్ చింత మౌనిక కోరారు. మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా సిఐటియు మరియు ప్రతిపక్ష పార్టీలన్నీ మనకు అండగా ఉన్నాయని ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని పెద్ద వంగర తొర్రూర్ మండలాల వివోఏలకు సూచించారు. వినతి పత్రం అందుకున్న ఆర్డీవో రమేష్ బాబు మాట్లాడుతూ మీ సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మార్క సాంబయ్య, తిమ్మిడి రవి, ఐకెపి వివో సంఘం నాయకులు హనుమంత్, రాధిక, రమ, మంజుల, రమేషు, గడ్డల రాము, ఇందిరా, కవిత, విజయలక్ష్మి, సోమశేఖర్, వెంకన్న, టి. రజిత, రమ, విజయ, తదితర వివోఏలు పాల్గొన్నారు.

కొడకండ్ల మినీ టెక్స్‌టైల్ పార్కుకు త్వరలోనే శంకుస్థాపన : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

హైదరాబాద్, మే18:సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు, మంత్రి కేటీఆర్ సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్లలో ఏర్పాటు చేయనున్న మినీ టెక్స్‌టైల్ పార్కుకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. సిరిసిల్ల మోడల్‌లో గ్రౌండింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ మేరకు మంత్రి టీఎస్ ఐఐసీ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి, టెక్స్ టైల్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ మిహిర్, టెక్స్ టైల్స్ అడిషనల్ డైరెక్టర్ వెంకటేశం, కొడకండ్ల సర్పంచ్ పసునూరి మధుసూదన్, సిందె రామోజీ, తదితరులతో నూతన సచివాలయంలోని తన పేషీలో మంత్రి గురువారం సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. చేనేత కార్మికులు కొడకండ్ల చుట్టుముట్టు ప్రాంతాల్లో అధికంగా ఉండి, ముంబై, భీవండి, సూరత్ వంటి ప్రాంతాలకు వలస పోతున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో వచ్చిన అభివృద్ధి, మార్పుల మాదిరిగానే, చేనేత రంగంలోనూ మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకనుగుణంగా ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు అనుమతిచ్చారని, అలాగే మంత్రి కేటీఆర్ సైతం సహకరించారని చెప్పారు. దీంతో అన్ని రకాల అనుమతులు వచ్చి, భూ సేకరణ కూడా పూర్తయిందన్నారు. అయితే, నిర్ణీత స్థలంలో సిరిసిల్ల మోడల్‌లో పార్క్ ఏర్పాటు చేస్తే, అందుబాటులో ఉండే కార్మికులకు వాటిని సాధ్యమైనంత తక్కువ మొత్తానికి కేటాయించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని నిర్ణయించామన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని, ఆయా శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. మొదటి దశ పనులను సెప్టెంబర్‌లోగా పూర్తి చేయాలని చెప్పారు.

ఇవిఎం గోడౌన్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలి:కలెక్టర్ గౌతమ్

ఖమ్మం, మే18: (నేటినిజం ప్రతినిధి): ఇవిఎం గోడౌన్ నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసి ఆవరణలో నిర్మించనున్న ఇవిఎం గోడౌన్ నిర్మాణ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. రూ. 2.7 కోట్ల వ్యయ అంచనాలతో గోడౌన్ నిర్మాణం జరుగనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రతా, డిజైన్ పరంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామప్రసాద్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాంబాబు, ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.

ఇంటర్ లో స్టేట్-2 ర్యాంక్ సాధించిన విద్యార్థినీకి డాక్టర్ గోలి మోహన్ సన్మానం

రాజన్న సిరిసిల్ల, మే18:(నేటినిజం ప్రతినిధి): మే 18 నేటి మన దేశ మ్ ప్రతినిధి : ఇంటర్ లో స్టేట్-2 ర్యాంక్ సాధించిన కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన ధర్మపురి భార్గవి డాక్టర్ గోలి మోహన్ గురువారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా

డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ యువత తనకున్న సమయాన్ని వృధా చేయకుండా ఉంటే ఉన్నతమైన లక్ష్యాలు చేరడం సులువైన మార్గం అవుతుందని అన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గంలో నడవడానికి చదువు ఒక్కటే మార్గం అని సూచించారు. వేములవాడ నియోజకవర్గంలోని చదువుకునే యువతీ, యువకులకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని తెలిపారు. యువత మంచి లక్ష్యం వైపు నడవాలని, చెడు మార్గమును ఎంచుకోవద్దని సూచించారు. వేములవాడ నియోజకవర్గంలోని సర్పంచులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామ సర్పంచ్ లు తమ గ్రామంలోని యువతీ, యువకులకు చదువు మార్గం వైపు నడిపించాలని సూచించారు. చదువు మాత్రమే గుర్తింపు ఇస్తుందని, దాని ద్వారా అమ్మ నాన్నలకు, గ్రామానికి, రాష్ట్రానికి దేశానికి పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలను డిజిటలేషన్ చేయడానికి ఒక ప్రణాళికతో ముందుకు వస్తున్నానని త్వరలోనే వేములవాడ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులతో ఒక సదస్సు నిర్వహించి విధి విధానాలను ఎలా ఉండాలో మార్గదర్శకాలను చూపిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సభ్యులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

మహీంద్రా విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి ఎం.ఎ. ఇన్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభం

హైదరాబాద్, మే18:మహీంద్రా విశ్వవిద్యాలయంలోని ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రెండేళ్ల, పూర్తి-సమయం ఎం ఎ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది, తరగతులు ఆగస్టు 2023 నుండి ప్రారంభమవుతాయి. విశ్వవిద్యాలయం ఇప్పుడు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. విద్యా రంగంలో వృత్తిని సృష్టించాలని కోరుకునే అర్హతగల అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల నుండి. ఎడ్యుకేషన్‌లో ఎం ఎ ప్రారంభించడం ద్వారా, మహీంద్రా విశ్వవిద్యాలయం భారతదేశంలో నిరంతరం అభివృద్ధి చెందుతున్న విద్యా రంగానికి విద్యార్థులను సిద్ధం చేయడానికి ఎంపిక చేసిన సంస్థల లీగ్‌లో చేరింది.మహీంద్రా యూనివర్శిటీ ద్వారా విద్యలో ఎం ఎ ప్రవేశ పెట్టడం ద్వారా విద్యారంగంలో భావి ఆలోచనాపరులు , నాయకులను విమర్శనాత్మకంగా సమాచారంతో సిద్ధం చేయనుంది.

ఈ కార్యక్రమం విద్యార్థులకు క్లిష్టమైన పరిశోధన నైపుణ్యాలు, సైద్ధాంతిక పరిజ్ఞానం, నేపథ్య విశ్లేషణాత్మక ఎక్స్‌పోజిషన్‌లో శిక్షణనిస్తుంది. ఫీల్డ్-బేస్డ్ లెర్నింగ్‌లతో స్పష్టమైన అనుసంధానాన్ని అందిస్తుంది, ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లోని అధ్యాపకులు భారతదేశం విదేశాలలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాలు పరిశోధనా కేంద్రాలలో విద్యా అధ్యయనాలలో శిక్షణ పొందారు వారు వివిధ జాతీయంగా అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన సంస్థలు థింక్-ట్యాంక్‌లతో చాలా సంవత్సరాల పాటు ఒప్పంద అవగాహనా ఉంటుంది . విద్య యొక్క వివిధ అంశాలపై వారి పరిశోధనలు తరగతి గదులలో బోధన అభ్యాస ప్రక్రియలను తెలియజేస్తాయి అని సంస్థ నిర్వాయకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఎంఏ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తున్నట్లు ఇందిరా మహీంద్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ "అన్ని స్థాయిలలో (ఎలిమెంటరీ, సెకండరీ, హయ్యర్, వొకేషనల్) విద్య విస్తరణ పరంగా మనం విప్లవ యుగంలోకి వెళ్తున్నాం. మరియు చిన్ననాటి విద్య), ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలను దాటి ముందుకు వెళ్లగలిగే సుశిక్షితులైన నిపుణులు మరియు బహుళ-క్రమశిక్షణా ప్రాంతాలు మరియు సబ్జెక్ట్‌ల విస్తృత పూల్ నుండి ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లలోకి తీసుకోబడిన మరింత మంది సుశిక్షితులైన నిపుణులు మాకు అవసరం.

ప్రజా ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మే18:(నేటినిజం ప్రతినిధి): బోయినపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ, పెట్రోలింగ్ లను పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘాను ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టికాల్స్ పనితీరు పరిశీలించారు.

పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకొని, ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల్లో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పైఅధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.

ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.

ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.

ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచరి, సిఐ బన్సీలాల్, ఎస్ఐ మహేందర్, సిబ్బంది ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.